# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక :247 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తిరుపతి సోమవారం 14 సెప్టెంబర్ 2026 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE :247 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : TIRUPATI MON 14 SEPTEMBER 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur


## డీఎస్సీపై బురద చల్లొద్దు.. ఆధారాలుంటే చూపండి



- డీఎస్సీపై గొడ్డలి పార్టీది దుష్ప్రచారం అన్న పల్లా
- ఆధారాలుంటే ఆరోపణలు నిరూపించాలని సవాల్
- ప్రజల దృష్టి మళ్లించడానికే జగన్ ఆరోపణలని విమర్శ
- చంద్రబాబు, లోకేశ్ చొరవతో యువతకు ఉద్యోగ భరోసా అని స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో మెగా డీఎస్సీ నియామక ప్రక్రియపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోందంటూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని, ఎంపికైన అభ్యర్థులే ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యమని ఆయన అన్నారు. డీఎస్సీ నియామకాలపై బురదజల్లడం ద్వారా మాజీ ముఖ్యమంత్రి జగన్ తన దిగజారుడు రాజకీయాలను బయటపెట్టుకుంటున్నారని ఆయన విమర్శించారు. విశాఖపట్నంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు, డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగం పొందిన ఒక అభ్యర్థిని స్వయంగా కలిసి, ఎంపిక ప్రక్రియ ఎలా జరిగిందో వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాతపరీక్ష నుంచి కౌన్సెలింగ్, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ వరకు ప్రతి దశలోనూ ప్రభుత్వం పారదర్శకత పాటించిందని, ఎక్కడా ఎలాంటి ఇబ్బంది ఎదురవలేదని ఆ అభ్యర్థి తనకు వివరించినట్లు పల్లా తెలిపారు. అభ్యర్థులే వాస్తవాలు చెబుతున్నా, గొడ్డలి పార్టీ నేతలు అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

- మిగతా 2లో

## ఏపీ టెట్-2026 జూన్ ఫలితాలు విడుదల చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్



- ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) జూన్ 2026 ఫలితాలు విడుదల
- ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల్లో 51%, సాధారణ అభ్యర్థుల్లో 47 శాతం మంది ఉత్తీర్ణత
- అధికారిక వెబ్‌సైట్, వాట్సాప్ నంబర్ ద్వారా ఫలితాలను తెలుసుకునే అవకాశం
- ఉత్తీర్ణులైన వారికి శుభాకాంక్షలు, అర్హత సాధించని వారికి ధైర్యం చెప్పిన లోకేశ్

- మిగతా 2లో




## ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు ముఖ్యమంత్రి చంద్రబాబు

- రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు
- అన్ని వర్గాలను ఏకం చేసే సామాజిక పండుగ అని వెల్లడి
- మట్టి వినాయక ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపు
- రాష్ట్ర అభివృద్ధికి ఆటంకాలు తొలగాలని గణనాథుడిని ప్రార్థించినట్లు వెల్లడి

- మిగతా 2లో

## మెగా డీఎస్సీపై జగన్ ఫైర్..

### 65 నుంచి 77 మార్కులు ఎలా వచ్చాయి?

### కూటమి ప్రభుత్వంపై జగన్ మరోసారి ఫైర్

- డీఎస్సీ పోస్టింగ్‌లో అక్రమాలు జరిగాయంటూ వైసీపీ అధినేత జగన్ ఆరోపణలు
- 65 మార్కుల నుంచి 77 మార్కులకు మారిన వైనంపై సందేహాలు
- అర్హత లేని టెట్ పేపర్‌తో ఉద్యోగం ఇచ్చారని విమర్శ
- ఈ స్కాంపై చంద్రబాబు నైతిక బాధ్యత వహించాలని డిమాండ్



టీడీపీ ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియలో భారీ స్కాం జరిగిందంటూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆరోపిస్తుండడం తెలిసిందే. దీనిపై ఆయన సోషల్ మీడియా వేదికగా మరోసారి ధ్వజమెత్తారు. ఓ అభ్యర్థి విషయంలో జరిగింది సరైన, పారదర్శక విధానమేనా? అని ముఖ్యమంత్రి చంద్రబాబును నిలదీశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. జగన్ తన పోస్టులో పేర్కొన్న వివరాల ప్రకారం, ఒక అభ్యర్థికి 65 టెట్ మార్కులతో, ఏడు దశల వెరిఫికేషన్ తర్వాత ఉద్యోగం కేటాయించారు. అయితే, ఆ తర్వాత అదే అభ్యర్థి అనర్హుడని డీఈవో నిర్ధారించారని తెలిపారు. అలాంటప్పుడు ఆ ఏడు దశల వెరిఫికేషన్‌లో ఏం జరిగిందని ప్రశ్నించారు. తనకు ఉద్యోగం ఎలా వచ్చిందో తెలియదని అభ్యర్థే చెప్పిన విషయాన్ని కూడా జగన్ ప్రస్తావించారు. విమర్శలు వెల్లువెత్తిన తర్వాత, ఆ అభ్యర్థికి 2018 టెట్‌లో 77 మార్కులు వచ్చాయని అధికారులు చెప్పడంపై జగన్ సందేహాలు లేవనెత్తారు. ఆ మార్కులు ముందే ఉంటే, డీఈవో ఎందుకు అనర్హుడని ప్రకటించారని ప్రశ్నించారు. అంతేకాకుండా, ఆ 77 మార్కులు ఎస్‌జీటీ పోస్టుకు అవసరమైన పేపర్–I-Aకు బదులుగా, స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన పేపర్–II–బీలో వచ్చాయని, అయినా ఎలా అర్హత కల్పించారని నిలదీశారు. 2018 టెట్ స్కోర్‌తో నే ఉద్యోగానికి అర్హత ఉంటే, ఆ అభ్యర్థి 2025లో మళ్లీ టెట్ ఎందుకు రాశారని జగన్ ప్రశ్నించారు. ఇన్ని మలుపుల తర్వాత ఈ నియామక ప్రక్రియను పారదర్శకంగా జరిగిందని చెప్పగలరా? అని అన్నారు. ఇది డీఎస్సీ స్కామ్‌ను ప్రోత్సహించడం కాదా? అని ప్రశ్నిస్తూ, దీనికి చంద్రబాబు నైతిక బాధ్యత వహించాలని జగన్ డిమాండ్ చేశారు.



## ఆపరేషన్ అరణ్యలో తీవ్ర ఉద్రిక్తత..

### స్మగ్లర్ల దాడిలో ముగ్గురు అటవీ సిబ్బందికి గాయాలు.. పవన్ ఆగ్రహం

- అన్నమయ్య జిల్లాలో ఎర్రచందనం స్మగ్లర్ల దాడి
- అటవీ అధికారుల వాహనాన్ని ఢీకొట్టిన స్మగ్లింగ్ ముఠా
- ఘటనలో ముగ్గురు ఫారెస్ట్ అధికారులకు గాయాలు
- గాయపడిన సిబ్బందికి మెరుగైన వైద్యం అందిస్తామని పవన్ కళ్యాణ్ హామీ
- స్మగ్లర్లపై కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వం హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లాలో ఎర్రచందనం స్మగ్లర్లు మరోసారి రెచ్చిపోయారు. తమను అడ్డుకునేందుకు ప్రయత్నించిన అటవీ శాఖ అధికారులపై వాహనంతో దాడికి తెగబడ్డారు. ఈ ఘటనలో ముగ్గురు అటవీ శాఖ సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం రొంపిచర్ల మండలం బొమ్మయ్యగారిపల్లి సమీపంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, ఎర్రచందనం దుంగలను అక్రమంగా తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో అటవీ శాఖ సిబ్బంది 'ఆపరేషన్ అరణ్య' చేపట్టారు. ఇందులో భాగంగా స్మగ్లర్ల వాహనాన్ని అడ్డుకునేందుకు తమ పెట్రోలింగ్

- మిగతా 2లో

## సెలవు



పాఠకులకు, ప్రకటన కర్తలకు, మిత్రులు, శ్రేయోభిలాషులకు వినాయక చవితి శుభాకాంక్షలు. నేడు వినాయక చవితి సందర్భంగా సోమవారం పత్రికకు సెలవు. మంగళవారం పునః ప్రారంభం.

## పల్నాడులో భారీ వర్షం.. పిడుగుపాటుకు నలుగురి మృతి

### సీఎం చంద్రబాబు తీవ్ర విచారం



- పల్నాడు జిల్లాలో పిడుగుపాటుకు నలుగురు మృతి
- మృతుల కుటుంబాలకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతి
- బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా
- ఉరుముల శబ్దానికి ఇద్దరు, పిడుగుపాటుకు మరో ఇద్దరు మృతి
- పండుగపూట విషాదం జరగడంపై ముఖ్యమంత్రి తీవ్ర ఆవేదన

- మిగతా 2లో



## ఏఐ గురించి వాళ్లే భయపెడుతున్నారు

పెన్ పవర్ డెస్క్: కృత్రిమ మేధ దూకుడుకు అడ్డుకట్ట వేయాలని, దానిపై కఠినమైన నియంత్రణలు విధించాలని వస్తోన్న వాదనలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తోసిపుచ్చారు. ప్రతికూల శక్తులే ఈ సాంకేతికతపై భయాలను పెంచుతున్నాయని అన్నారు. జరగని విషయాలనే వాళ్లు లేవనెత్తుతున్నారని, వారి

- మిగతా 2లో

## తెలంగాణలో లోక్ అదాలత్ సక్సెస్.. సైబర్ బాధితులకు రూ.42 కోట్ల వాపసు

- తెలంగాణలో మూడో జాతీయ లోక్ అదాలత్ విజయవంతం
- మొత్తం 1.51 లక్షలకు పైగా క్రిమినల్ కేసులు పరిష్కారం
- 3,896 సైబర్ ఫ్రాడ్ కేసుల సెటిల్‌మెంట్.. బాధితులకు రూ.42.29 కోట్ల వాపసు
- కేసుల పరిష్కారంలో హైదరాబాద్, ఖమ్మం, గద్వాల యూనిట్లు టాప్
- న్యాయవ్యవస్థ, పోలీసుల సమన్వయంతో కేసుల భారం తగ్గింపు

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించిన మూడో జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో 3,896 సైబర్ మోసాల కేసులతో సహా మొత్తం 1.51 లక్షలకు పైగా రాజీపడదగిన (కాంపౌండబుల్) క్రిమినల్ కేసులను పరిష్కరించినట్లు తెలంగాణ

- మిగతా 2లో



## ముగిసిన 18వ బ్రిక్స్ సదస్సు..

### ప్రపంచ నేతలకు ధన్యవాదాలు తెలిపిన ప్రధాని మోదీ

- న్యూఢిల్లీలో విజయవంతంగా 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు
- సహకారంతోనే సవాళ్లను ఎదుర్కోవాలని సభ్య దేశాలకు ప్రధాని మోదీ పిలుపు
- తదుపరి బ్రిక్స్ సదస్సుకు చైనా ఆతిథ్యం ఇవ్వనున్నట్లు ప్రకటన
- భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేసే న్యూఢిల్లీ డిక్లరేషన్‌కు కూటమి ఆమోదం

- మిగతా 2లో





## రూల్స్ లేని ప్రపంచం.. సిగ్నల్స్ లేని కూడలి లాంటిది

పెన్ పవర్ డెస్క్: రూల్స్ లేని ప్రపంచం.. ట్రాఫిక్ సిగ్నల్స్ లేని కూడలి లాంటిదని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అన్నారు. అటువంటి పరిస్థితుల్లో గందరగోళం తప్పదని హెచ్చరించారు. దిల్లీ వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ముగింపు కార్యక్రమంలో

- మిగతా 2లో




# గాడిలో పడ్డట్టేనా?

బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ శనివారం భేటీ అయ్యారు. ఆరేళ్ల క్రితం ఇరు దేశాల మధ్య చోటుచేసుకున్న ఘర్షణతో దెబ్బతిన్న సంబంధాలను తిరిగి గాడిలో పెట్టే ప్రయత్నాల్లో భాగంగా ఈ సమావేశం జరిగింది. చైనాతో సంబంధాలను భారత్‌తో కలిసి దీర్ఘకాలిక, వ్యూహాత్మక దృష్టితో చూస్తున్నామని జిన్‌పింగ్ చెప్పారు. ఇరు దేశాలు పరస్పర బలాలను ఉపయోగించు కోవాలని, ఒకరికొకరు మద్దతుగా నిలవాలని, ఉమ్మడి అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని అన్నారు. ప్రపంచ దక్షిణ దేశాల్లో భారత్, చైనా కీలక భాగస్వాములని జిన్‌పింగ్ పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య ఉన్నత స్థాయి సహకారాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. బహుళ ధ్రువ ప్రపంచాన్ని ప్రోత్సహించడంతో పాటు ప్రపంచ శాంతి, స్థిరత్వానికి రెండు దేశాలు తోడ్పడాలని అన్నారు. ఇరు దేశాల మధ్య సంస్థాగత స్థాయి సంబంధాలు క్రమంగా పునరుద్ధరిస్తున్నామని జిన్‌పింగ్ చెప్పారు. ద్వైపాక్షిక వాణిజ్యం కూడా విస్తరిస్తోందని చైనా అధికారిక వార్తా సంస్థ షిన్‌హువా తెలిపింది. భారత్, చైనా ప్రత్యర్థులు కాదని, భాగస్వాములని జిన్‌పింగ్ చెప్పినట్లు పేర్కొంది. ఒకరి అభివృద్ధికి మరొకరు అవకాశాలు కల్పిస్తారే తప్ప, ముప్పుగా మారరని ఆయన అన్నారు. బ్రిక్స్ సదస్సు నిర్వహణలో చైనా అందించిన సహకారానికి మోదీ కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఏడాది బ్రిక్స్ సదస్సును చైనా నిర్వహించనుంది. బ్రిక్స్ అనేది బ్రెజిల్, రష్యా, భారత్, చైనా అనే వ్యవస్థాపక దేశాలతో పాటు దక్షిణాఫ్రికా చేరిన కూటమి.

**సరిహద్దు శాంతిపైనే సంబంధాల భవిష్యత్తు...**

వివాదాస్పద సరిహద్దులో శాంతి నెలకొనడం ద్వైపాక్షిక సంబంధాల విస్తరణకు ఎంతో కీలకమని మోదీ చెప్పారు. ఇప్పటికే కుదిరిన ఒప్పందాలను రెండు దేశాలు గౌరవించాలని కోరారు. ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదానికి న్యాయమైన, పరస్పరం ఆమోదయోగ్య మైన పరిష్కారం కనుగొనాలన్న నిబద్ధతను ఇద్దరు నేతలు పునరుద్ఘాటించారని భారత విదేశాంగ శాఖ శనివారం తెలిపింది."భేదాభిప్రాయాలు వివాదాలుగా మారకూడదు" అని మోదీ అన్నారు. "పరస్పర గౌరవం, పరస్పర సున్నితత్వం, పరస్పర ప్రయోజనం అనే మూడు అంశాలను రెండు దేశాలు మార్గదర్శకంగా తీసుకోవాలి" అని చెప్పారు. ప్రజల మధ్య సంబంధాలను, వ్యాపార సంబంధాలను మరింత విస్తరించడంపైనా నేతలు చర్చించారు. వాణిజ్య అసమతుల్యత, సరఫరా వ్యవస్థకు సంబంధించిన సమస్యలు, మార్కెట్ అందుబాటుపై ఉన్న ఆందోళనలను పరిష్కరించే అంశాన్ని కూడా చర్చించి నట్లు విదేశాంగ శాఖ తెలిపింది. గత ఏడాది షాంఘై సహకార సంస్థ సదస్సులో పాల్గొ నేందుకు మోదీ చైనాలో పర్యటించినప్పుడు ఇద్దరు నేతలు చర్చలు జరిపారు. చైనా ఏర్పాటు చేసిన ఈ సంస్థ ప్రాంతీయ రాజకీయ, ఆర్థిక, భద్రతా అంశాల్లో సహకారం కోసం పనిచేస్తోంది.

**ఆరేళ్ల తర్వాత జాగ్రత్తగా ముందడుగు...**

2019 తర్వాత జిన్‌పింగ్ భారత్‌కు రావడం ఇదే తొలిసారి. దీంతో భారత్, చైనా సంబంధాల్లో ఇటీవలి కాలంలో కనిపిస్తున్న సానుకూల మార్పు మరింత ముందుకు సాగుతుందా అన్నది ఈ పర్యటనతో తేలనుంది. 2020లో లద్దాఖ్‌లోని చల్లని ఎడారి ప్రాంతంలో భారత్, చైనా సైనికుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘటనలో కనీసం 20 మంది భారత సైనికులు, నలుగురు చైనా సైనికులు చనిపోయారు. అనంతరం ఇరు దేశాల మధ్య సుదీర్ఘ సైనిక ప్రతిష్ఠంభన కొనసాగింది. కఠినమైన పర్వత ప్రాంతంలో రెండు దేశాలు భారీగా సైన్యాన్ని మోహరించాయి. ఆర్టిలరీ, ట్యాంకులు, యుద్ధ విమానాలను కూడా అక్కడ ఏర్పాటు చేశాయి. ఆ తర్వాత ఉద్రిక్తతలను తగ్గించేందుకు భారత్, చైనా పలు చర్యలు చేపట్టాయి. అయినా ఇరు దేశాల మధ్య అనుమానాలు పూర్తిగా తొలగిపోలేదు. అణ్వస్త్రాలు కలిగిన ఈ రెండు దేశాలు సరిహద్దులోని కొన్ని ప్రాంతాలపై ఇప్పటికీ వివాదం కొనసాగిస్తున్నాయి. చైనాతో భారత్‌కు ఉన్న భారీ వాణిజ్య లోటు, చైనా పెట్టుబడులు, సాంకేతికతపై ఉన్న ఆంక్షలు, ఆసియాలో ఇరు దేశాల వ్యూహాత్మక ప్రయోజనాల మధ్య పోటీ సంబంధాలపై ప్రభావం చూపుతున్నాయి. చైనాతో వివాదాస్పద సరిహద్దు వెంబడి భారత్ సైనిక మౌలిక వసతులను గణనీయంగా పెంచింది. అటు చైనా కూడా తన వైపు రహదారులు, రక్షణ ఏర్పాట్లను విస్తరించింది. ఇటీవలి కాలంలో ఇరు దేశాల మధ్య కనిపిస్తున్న సానుకూల మార్పు విస్తృత స్థాయిలో సంబంధాల స్థిరీకరణకు దారితీస్తుందా అన్నది జిన్‌పింగ్ పర్యటనతో తేలనుంది. 1962 యుద్ధం తర్వాత భారత్, చైనా ఆర్థిక వ్యవస్థలు గణనీయంగా వృద్ధి చెందాయి. అయితే భారత్‌తో పోలిస్తే చైనా ఆర్థికంగా చాలా ముందుకు వెళ్లింది. భారత్‌తో చైనా భారీ వాణిజ్య మిగులు సాధిస్తోంది. పెరుగుతున్న ఆర్థిక పోటీకి తోడు పాత భూభాగ, వ్యూహాత్మక విభేదాలు కూడా కొనసాగుతున్నాయి. చైనాలో పెరుగుతున్న కార్మిక వ్యయాలు, అమెరికా, యూరప్‌తో చైనాకు పెరుగుతున్న విభేదాలను భారత్ అవకాశంగా చూస్తోంది. విదేశీ తయారీ సంస్థలకు ప్రత్యామ్నాయ కేంద్రంగా భారత్‌ను నిలబెట్టేందుకు న్యూఢిల్లీ ప్రయత్నిస్తోంది. చైనా చేపట్టిన బహుళ బిలియన్ డాలర్ల బెల్ట్ అండ్ రోడ్ కార్యక్రమంపైనా భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఆ కార్యక్రమాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అదే సమయంలో అమెరికాతో భారత్ పెంచుకుంటున్న వ్యూహాత్మక భాగస్వామ్యంపై చైనా ఆందోళన వ్యక్తం చేస్తోంది. చైనా ఎదుగుదలను అడ్డుకునే ప్రయత్నాల్లో భాగంగానే భారత్--అమెరికా సంబంధాలను బీజింగ్ చూస్తోంది.

# డీఎస్సీపై బురద చల్లొద్దు.. ఆధారాలుంటే చూపండి

**వంద శాతం పారదర్శకంగా నియామకాలు**

కూటమి ప్రభుత్వం 16,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియను వంద శాతం పారదర్శకంగా, కేవలం మెరిట్ ప్రాతిపదికనే చేపట్టిందని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. క్రీడా కోటాలో సైతం అభ్యర్థుల అర్హతలను, వారు సమర్పించిన ధ్రువపత్రాలను నిపుణులతో క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఈ ప్రక్రియలో ఎక్కడైనా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్న వారు, అందుకు సంబంధించిన ఆధారాలతో సహా ఫిర్యాదు చేయాలని ఆయన సవాల్ విసిరారు. ఆధారాలు లేకుండా కేవలం రాజకీయ లబ్ధి కోసం ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

**దొంగే దొంగ అన్నట్లు వైసీపీ తీరు**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో డీఎస్సీ నిర్వహణను పూర్తిగా గాలికొదిలేసి, ఏపీపీఎస్సీలో అక్రమాలకు పాల్పడిన వారు ఇప్పుడు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని పల్లా ఎద్దేవా చేశారు. "వైసీపీ పాలనలో జరిగిన అవకతవకలు ఒక్కొక్కటిగా బయటకు వస్తాయనే భయంతోనే జగన్ రెడ్డి, ప్రజల దృష్టిని మళ్లించడానికి డీఎస్సీపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. వారి తీరు దొంగే దొంగ అని అరిచినట్లుగా ఉంది" అని పల్లా విమర్శించారు. అభ్యర్థులు ఏళ్ల తరబడి కష్టపడి చదివి సాధించుకున్న ఉద్యోగాలను రాజకీయ వివాదాల్లోకి లాగడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని పల్లా తెలిపారు. మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక చొరవతో నియామక ప్రక్రియలు వేగవంతమయ్యాయని, అర్హులైన యువతకు భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. యువత భవిష్యత్తుతో ఆడుకునే రాజకీయాలు మానుకోవాలని జగన్ రెడ్డికి హితవు పలికారు. గొడ్డలి పార్టీ ఎన్ని కుట్రలు పన్నినా, వాస్తవాలను దాచలేరని, వారి దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

## ఏపీ టెట్-2026 జూన్ ఫలితాలు విడుదల చేసిన

# విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు శుభవార్త. ఏపీ టెట్-2026 జూన్ కు సంబంధించిన ఫలితాలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదివారం విడుదల చేశారు. ఈ పరీక్షలో ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులు 51 శాతం ఉత్తీర్ణత సాధించగా, సాధారణ అభ్యర్థులు 47 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ.. టెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులందరికీ, ముఖ్యంగా ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. "ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులు తమ అకడమిక్ నైపుణ్యాన్ని, నిబద్ధతను మరోసారి నిరూపించుకున్నారు. మీ కృషి, అంకితభావం ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయి" అని ఆయన ప్రశంసించారు.ఖఅదే సమయంలో, ఈసారి అర్హత సాధించలేకపోయిన అభ్యర్థులు నిరాశ చెందవద్దని లోకేశ్ భరోసా ఇచ్చారు. "విజయం అనేది ఒక గమ్యం కాదు, అదొక ప్రయాణం. కాబట్టి పట్టుదలతో ప్రయత్నిస్తూనే ఉండండి" అని వారికి ధైర్యం చెప్పారు. లక్ష్యసాధన కోసం కృషి కొనసాగించాలని

సూచించారు. టెట్ ఫలితాలను అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ఖజ్ఞ్వ్.ఖజూఎటం౦.అఅ ద్వారా తెలుసుకోవచ్చు. దీంతో పాటు, అభ్యర్థుల సౌలభ్యం కోసం 9552300009 అనే వాట్సాప్ నంబర్ ద్వారా కూడా ఫలితాలను పొందే సదుపాయాన్ని కల్పించినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. అభ్యర్థులు తమ వివరాలను నమోదు చేసి ఫలితాలను సులభంగా చూసుకోవచ్చు. ఉపాధ్యాయ నియామకాలకు టెట్ అర్హత తప్పనిసరి కావడంతో ఈ ఫలితాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది.

## ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు ముఖ్యమంత్రి చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి (సెప్టెంబరు 13) పండుగ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించి, విజయాలను అందించే వినాయకుడిని ప్రతి ఇంటా భక్తిశ్రద్ధలతో కొలుస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పందిస్తూ, "వినాయక చవితి అనేది ఊళ్లు, పట్టణాలు అనే తేడా లేకుండా వాడవాడలా ఎంతో ఘనంగా జరుపుకునే పండుగ. అన్ని వర్గాల ప్రజలను ఒక్కచోట చేర్చే గొప్ప సామాజిక వేడుక ఇది" అని వివరించారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను నొక్కిచెబుతూ, ప్రజలందరూ మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. తద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూనే పర్యావరణానికి మేలు చేసినవారమవుతామని సూచించారు. ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు ఎలాంటి ఆటంకాలు ఎదురుకాకుండా ఆశీర్వదించాలని తాను గణనాథుడిని ప్రార్థిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తన సందేశంలో వివరించారు.

## పల్నాడులో భారీ వర్షం.. పిడుగుపాటుకు నలుగురి మృతి

# సీఎం చంద్రబాబు తీవ్ర విచారం

జిల్లాలోని నరసరావుపేట ప్రాంతంలో వేకువజామున ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షం తీవ్ర విషాదాన్ని నింపింది. పిడుగుపాటు కారణంగా వేర్వేరు గ్రామాల్లో ఒకే రోజు నలుగురు ప్రాణాలు కోల్పోయారు. పెట్లూరివారి పాలెంలో తల్లపునేని నాగమ్మ (63) ఇంటి సమీపంలోని కొబ్బరి చెట్టుపై పిడుగు పడగా.. ఆ శబ్దానికి ఆమె గుండె ఆగి మృతి చెందింది. అలాగే లక్ష్మీపురంలో ఇంటి పక్కనే పెద్ద శబ్దంతో పిడుగు పడటంతో మేకల వెంకాయమ్మ (60) గుండెపోటుతో చనిపోయింది. మరోవైపు పాలపాడు గ్రామానికి చెందిన రైతు దేరంగుల వెంకటయ్య, యక్కలవారిపాలేనికి చెందిన రైతు మజ్జిగ చిన్న కోటేశ్వరరావు పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మరణించారు. ఇదే సమయంలో మరో రెండు గ్రామాల్లో పడిన పిడుగుల ధాటికి మూడు ఆటోలతో పాటు కొబ్బరి, మామిడి చెట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పల్నాడు జిల్లాలో పిడుగుపాటుకు గురై నలుగురు వ్యక్తులు మరణించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పండుగపూట నాలుగు కుటుంబాల్లో తీరని విషాదం నెలకొనడం తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కష్టకాలంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, వారిని ఆదుకుంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

**అసలేం జరిగింది?**

పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం ఉదయం భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. ఈ ప్రకృతి బీభత్సంలో పిడుగులు పడి వేర్వేరు గ్రామాలకు చెందిన నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలతో ఆయా గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

**మృతుల వివరాలు..**

నరసరావుపేట మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామానికి చెందిన తలపనేని నాగమ్మ (63) ఇంటి సమీపంలోని కొబ్బరిచెట్టుపై పిడుగు పడింది. ఆ తీవ్రమైన శబ్దానికి భయపడి గుండెపోటుకు గురైన ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. అదేవిధంగా, కాకాని శివారు లక్ష్మీపురం గ్రామానికి చెందిన మేకల వెంకాయమ్మ (60) కూడా తన ఇంటి వద్ద పిడుగు పడిన భారీ శబ్దానికి గుండె ఆగి మరణించారు.

మరో రెండు ఘటనల్లో, పాలపాడు గ్రామానికి చెందిన రైతు దేరంగుల వెంకటయ్య, యాకలవారిపాలెంకు చెందిన మరో రైతు మజ్జిగ చిన్న కోటేశ్వరరావు పిడుగుపాటుకు నేరుగా గురై ప్రాణాలు విడిచారు. పొలాల్లో పనుల్లో ఉన్న సమయంలో ఈ దుర్ఘటనలు జరిగినట్లు తెలుస్తోంది. ఈ పిడుగుల కారణంగా రెండు వేర్వేరు గ్రామాల్లో మూడు ఆటోలు, పలు కొబ్బరి, మామిడి చెట్లు కూడా దెబ్బతిన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు.

## ఆపరేషన్ అరణ్యలో తీవ్ర ఉద్రిక్తత.. స్మగ్లర్ల దాడిలో ముగ్గురు అటవీ సిబ్బందికి గాయాలు.. పవన్ ఆగ్రహం

- మొదటి పేజి తరువాయి

వాహనాన్ని రోడ్డుకు అడ్డంగా నిలిపారు. అయితే, అక్కడికి వేగంగా దూసుకొచ్చిన స్మగ్లర్లు ఆగకుండా, అధికారుల వాహనాన్ని బలంగా ఢీకొట్టి పారిపోయేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనలో అటవీ శాఖ వాహనంతో పాటు స్మగ్లర్ల వాహనం కూడా దెబ్బతింది. ఈ దాడిలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కె. ప్రకాశ్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు పి. రెడ్డి ప్రసాద్, కె. ప్రతాప్‌లతో పాటు వాహన డ్రైవర్ చరణ్‌కు గాయాలయ్యాయి. అయినప్పటికీ, అటవీ సిబ్బంది ప్రాణాలకు తెగించి ఇద్దరు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు. స్మగ్లర్లలో ఇద్దరు గాయపడ్డారు. గాయపడిన సిబ్బందిని మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతిలోని ఎస్వీఆర్ఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగా ఉందని అధికారులు తెలిపారు. ఘటనా స్థలం నుంచి ఎర్రచందనం దుంగలు, ఒక తూకం యంత్రం, రంపం, గొడ్డళ్లు, స్మగ్లింగ్‌కు ఉపయోగించిన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. మరో ముగ్గురు స్మగ్లర్లు పరారీలో ఉన్నట్లు గుర్తించారు.

**ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీరియస్**

అటవీ సిబ్బందిపై జరిగిన దాడి ఘటనపై ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. అటవీ శాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నారు. ప్రాణాలకు తెగించి స్మగ్లర్లను పట్టుకున్న అధికారుల ధైర్యాన్ని ఆయన అభినందించారు. గాయపడిన సిబ్బందికి మెరుగైన వైద్యం అందించాలని, చికిత్స ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. సిబ్బంది పూర్తిగా కోలుకునే వరకు పీసీసీఎఫ్ పర్యవేక్షించాలని ఆదేశించారు.

అటవీ సంపదను దోచుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఈ విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ సిబ్బందిపై దాడులకు పాల్పడే వారిపై అత్యంత కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అటవీ నేరాలను అరికట్టడంలో తమ కూటమి ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని ఆయన పునరుద్ఘాటించారు. పరారీలో ఉన్న మిగతా ముగ్గురు నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని, స్మగ్లింగ్ ముఠాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని రెడ్ శాండర్స్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్ ఫోర్స్ అధికారులను ఆదేశించారు.

# ముగిసిన 18వ బ్రిక్స్ సదస్సు..

## ప్రపంచ నేతలకు ధన్యవాదాలు తెలిపిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ వేదికగా జరిగిన 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు విజయవంతంగా ముగిసింది. ముగింపు సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. సదస్సుకు హాజరైన సభ్య దేశాల అధినేతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తదుపరి బ్రిక్స్ సదస్సుకు చైనా ఆతిథ్యం ఇవ్వనుండటంతో, ఆ దేశానికి ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించి, సమ్మిళిత అభివృద్ధిని సాధించడానికి బ్రిక్స్ దేశాల మధ్య పరస్పర సహకారం అత్యంత కీలకమని నొక్కి చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక, రాజకీయ ఘర్షణల వల్ల సామాన్య ప్రజలు తీవ్రంగా ప్రభావితమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధునిక సాంకేతికత, కీలకమైన ఖనిజాలను కొన్ని శక్తులు ఆయుధాలుగా మార్చుకోవడంపై ఆయన తీవ్ర ఆందోళన వెలిబుచ్చారు. బ్రిక్స్ కూటమి మూడో దశాబ్దంలోకి అడుగుపెడుతున్న తరుణంలో, ప్రపంచం ఈ కూటమి నుంచి కేవలం ఆలోచనలు, వాగ్దానాలు కాకుండా ఉపయోగకరమైన ఫలితాలను ఆశిస్తోందని మోదీ స్పష్టం చేశారు. ఈ సదస్సులో ఆమోదించిన 'న్యూఢిల్లీ డిక్లరేషన్' కూటమి భవిష్యత్ దార్శనికతకు, పరస్పర సహకారానికి స్పష్టమైన దిశానిర్దేశం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సదస్సులో చైనా అధ్యక్షుడు

షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా, ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫతా ఎల్-సిసి, ఇథియోపియా ప్రధాని అబీయ్ అహ్మద్ అలీ, అబుదాబి క్రౌన్ ప్రిన్స్ షేక్ ఖలీద్ బిన్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ వంటి పలువురు దేశాధినేతలు పాల్గొన్నారు. వీరితో పాటు ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్, పలు దేశాల ప్రతినిధులు కూడా హాజరయ్యారు.

## తెలంగాణలో లోక్ అదాలత్ సక్సెస్.. సైబర్ బాధితులకు రూ.42 కోట్ల వాపసు

- మొదటి పేజి తరువాయి

పోలీస్ శాఖ ఆదివారం వెల్లడించింది. ఈ సెటిల్‌మెంట్ల ద్వారా సైబర్ నేరాల బాధితులకు ఏకంగా రూ. 42.29 కోట్లు తిరిగి అందజేయడం గమనార్హం. రాష్ట్రవ్యాప్తంగా కోర్టులలో కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు, కక్షిదారుల సమయం, డబ్బు ఆదా చేసే లక్ష్యంతో ఈ లోక్ అదాలత్ నిర్వహించారు. ఇరు పక్షాల మధ్య రాజీ, పరస్పర అంగీకారం ద్వారా వివిధ రకాల కేసులను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం దోహదపడింది. ఈ అవకాశాన్ని ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని పోలీసులు ప్రోత్సహించారు. ఇందుకోసం పరిష్కారానికి అర్హత ఉన్న కేసులను గుర్తించి, ఇరువర్గాలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. డీజీపీ కార్యాలయం విడుదల చేసిన ప్రకటన ప్రకారం, సెప్టెంబర్ 3న ప్రారంభమైన కేసుల పరిష్కార ప్రక్రియ సెప్టెంబర్ 12న ముగిసింది. ఈ సమయంలో మొత్తం 1,51,164 కేసులు పరిష్కారమయ్యాయి. వీటిలో 21,843 ఎఫ్ఐఆర్ కేసులు, 1,404 విపత్తు నిర్వహణ కేసులు, 61,052 పెట్టీ కేసులు, 62,969 మోటార్ వాహన చట్టం కేసులు ఉన్నాయి. ప్రత్యేకించి, 3,896 సైబర్ క్రైమ్ కేసుల పరిష్కారం ద్వారా బాధితులకు రూ. 42.29 కోట్ల మొత్తాన్ని తిరిగి చెల్లించారు.

కేసుల పరిష్కారంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన పోలీస్ యూనిట్లలో హైదరాబాద్ (15,944 కేసులు), ఖమ్మం (10,955 కేసులు), గద్వాల (8,469 కేసులు), వరంగల్ (8,404 కేసులు), మల్కాజ్‌గిరి (8,109 కేసులు) ముందున్నాయి. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ (TGLSA), జిల్లా జడ్జిలు, మేజిస్ట్రేట్లు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థలు (DLSA), పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీల సమష్టి కృషితో ఇంత పెద్ద సంఖ్యలో కేసులను పరిష్కరించడం సాధ్యమైందని డీజీపీ తెలిపారు. ఈ సమన్వయంతో కూడిన ప్రయత్నం వల్ల లోక్ అదాలత్ గొప్ప విజయాన్ని సాధించిందని ఆయన పేర్కొన్నారు.

## ఏఐ గురించి వాళ్లే భయపెడుతున్నారు

- మొదటి పేజి తరువాయి

ఆందోళనలు అతిశయంగా ఉన్నాయని చెప్పారు. చైనాపై అమెరికా ఆధిక్యాన్ని కొనసాగించాల్సిన అవసరముందని ట్రంప్ స్పష్టం చేశారు. "కృత్రిమ మేధలో చైనాను అధిగమిస్తున్నాం. ప్రపంచంలోనే మనది అత్యంత అధునాతన దేశం. దానిని అలాగే కొనసాగించాలని అనుకుంటున్నా. ఎందుకంటే.. ఏఐలో ఎవరు గెలిస్తే వారిదే విజయం" అని ట్రంప్ పేర్కొన్నారు. ఐర్లాండ్ పర్యటనకు వెళ్తున్న సమయంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ఏఐపై కఠిన నియంత్రణలు తీసుకురావడం అవసరమా? అని మీడియా అడిగిన ప్రశ్నకు ఈ విధంగా స్పందించారు. అయితే, రక్షణ చర్యలు మాత్రం చేపట్టవచ్చని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## రూల్స్ లేని ప్రపంచం.. సిగ్నల్స్ లేని కూడలి లాంటిది

- మొదటి పేజి తరువాయి

ఆయన ఈ మేరకు ప్రసంగించారు. సరఫరా గొలుసులను కాపాడి, సమీకృత మార్కెట్‌ను ప్రోత్సహించేందుకు గ్లోబల్ సౌత్ దేశాలతో తనకున్న సన్నిహిత సంబంధాలను బ్రిక్స్ ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా వాణిజ్యం, తయారీ రంగం, పెట్టుబడులు, సాంకేతిక సహకారాన్ని బలోపేతం చేసేందుకు ఐదు సూత్రాల ప్రణాళికను ప్రతిపాదించారు. బలవంతుడిదే రాజ్యమనే భావనను వీడాలని జిన్‌పింగ్ పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్ ఐక్యతకు సంబంధించి కొత్త అధ్యాయాన్ని లిఖించాలని బ్రిక్స్ దేశాధినేతలకు పిలుపునిచ్చారు. పరిమాణం, శక్తిసామర్థ్యాలు, సంపదతో సంబంధం లేకుండా ప్రపంచ వేదికపై అన్ని దేశాలు సమానమేనని, అంతర్జాతీయ నియమాలను అవన్నీ కలిసి రూపొందించాలని పేర్కొన్నారు. అంతర్జాతీయ చట్టాలు అందరికీ వర్తించేలా గ్లోబల్ సౌత్ దేశాలు కృషి చేయాలని చెప్పారు. ప్రపంచ వ్యవహారాల్లో ఐరాస అధికారాన్ని, పాత్రను సమర్థించాలని, అన్ని దేశాలకూ సమాన భాగస్వామ్యం ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.



## రసాయన రహిత బంకమన్నుతో వినాయక విగ్రహాల తయారీకి శ్రీకారం

### సరస్వతి కండ్రిగలో 15 కుటుంబాల వినూత్న సేవా కార్యక్రమం

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 13:**

మండలంలోని సరస్వతి కండ్రిగ గ్రామంలో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ సుమారు 15 కుటుంబాలు రెండు నెలల ముందుగానే రసాయనాలు, కెమికల్స్ లేని సహజ బంకమన్నుతో వినాయక విగ్రహాల తయారీకి శ్రీకారం చుట్టారు. పర్యావరణహిత వినాయక విగ్రహాలను తయారు చేసి భక్తులకు అందించాలనే సంకల్పంతో గ్రామస్థులు ముందుకు రావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. సహజ బంకమన్నుతో తయారు చేసే విగ్రహాలు నిమజ్జనం అనంతరం సులభంగా నీటిలో కలిసిపోవడంతో పాటు, జలవనరులకు హాని కలగకుండా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. "మట్టి వినాయకుడుపర్యావరణానికి మేలు" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సరస్వతి కండ్రిగకు చెందిన శాలివాహనులు బి. షణ్ముగం, బి. గురవయ్య, బి. మునేయ్య, టి. సుబ్రమణ్యం, బి. జితేంద్ర, టి. దాము, ఏ. మోహన్, బి. ఈశ్వరయ్య, బి. చంద్రయ్య, అరగొండ్రం మునేయ్య తదితరులు పాల్గొంటున్నారు.

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా। తిరుపతి। చిత్తూరు। వై.ఎస్.ఆర్. కడప

# మెగా డీఎస్సీపై తప్పుడు ప్రచారం సరికాదు



- మెరిట్‌తో ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయుల ప్రతిభను అవమానించొద్దు
- వైసీపీ వైఖరిపై ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం

**శ్రీకాళహస్తి, పెన్ పవర్ ,సెప్టెంబర్ 13:**

మెగా డీఎస్సీపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న ఆరోపణలను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. గత ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయ నియామకాల విషయంలో నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. అధికారంలోకి వస్తే తొలి సంతకం డీఎస్సీ ఫైలుపైనే చేస్తామని హామీ ఇచ్చి, ఐదేళ్ల పాలనలో ఆ హామీని నెరవేర్చలేదని ఆరోపించారు.

**గురువుల గౌరవాన్ని దెబ్బతీశారు:**

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులను పాఠశాలల నుంచి తప్పించి ఇతర విధుల్లో వినియోగించడం ద్వారా ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని గత ప్రభుత్వం దెబ్బతీసిందని బొజ్జల సుధీర్‌రెడ్డి విమర్శించారు. మద్యం దుకాణాలు, మటన్ షాపుల వద్ద కాపలాదారులుగా ఉపాధ్యాయులను నిలబెట్టిన పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని పేర్కొన్నారు.

**కూటమి ప్రభుత్వంలో నిరుద్యోగులకు భరోసా:**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో మెగా డీఎస్సీని అత్యంత పారదర్శకంగా నిర్వహించి 16 వేల మందికి పైగా నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని తెలిపారు. ప్రతిభ, మెరిట్ ఆధారంగా ఎంపికైన అభ్యర్థులు తమ కష్టంతో ఉద్యోగాలు సాధించారని అన్నారు.

**రాజకీయ ప్రయోజనాల కోసం నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు:**

మెగా డీఎస్సీ ప్రక్రియపై అనుమానాలు
కలిగించేలా తప్పుడు ప్రచారం చేయడం ద్వారా ఉద్యోగాలు పొందిన అభ్యర్థుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడం సరికాదని ఎమ్మెల్యే అన్నారు. విచారణల పేరుతో రాజకీయ ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

**మెరిట్‌తో ఉద్యోగాలు సాధించిన వారి గౌరవాన్ని కించపరిస్తే ఊరుకోం:**

ఎంతో కాలం కష్టపడి, పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల కృషిని కించపరిచేలా ఎవరైనా మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని బొజ్జల సుధీర్‌రెడ్డి హెచ్చరించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత అని, ప్రజలు వాస్తవాలను గమనించాలని ఆయన సూచించారు.

# ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వద్దు.. స్వదేశీ మట్టి వినాయకుడే ముద్దు

### - పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా వెయ్యికి పైగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



**ఏర్పేడు, పెన్ పవర్, సెప్టెంబర్ 13:**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు స్వస్తి పలికి, స్వదేశీ మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించాలని యువ సమాజ్ నిర్మాణ్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు ప్రజలకు పిలుపునిచ్చారు. సంస్థ ఫౌండర్ డాక్టర్ గానుగపెంట రమేష్, రాష్ట్ర అధ్యక్షులు తాళిక్కాల్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాలుగా కొనసాగుతున్న మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఏర్పేడు, ఆమందూరు, మేర్లపాక పంచాయతీలతో పాటు శ్రీకాళహస్తి, రేణిగుంట మండలాల్లోని పలు గ్రామాల్లో విగ్రహాలను పంపిణీ చేశారు. ఏర్పేడు మండలంలోని ఏర్పేడు, మేర్లపాక పంచాయతీల పరిధిలో వెయ్యికి పైగా మట్టి వినాయక విగ్రహాలను సంస్థ సభ్యుల బృందం గ్రామ ప్రజలకు ఉచితంగా అందజేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తాళిక్కాల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రసాయన రంగులతో తయారు చేసిన ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమై, జలచర జీవరాశులకు తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉందన్నారు. "ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి. భావితరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి" అని ఆయన కోరారు. గ్రామాల్లో ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ మట్టి విగ్రహాల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. వినాయక చవితి సందర్భంగా "మట్టి వినాయకుడిని పూజిద్దాం.. ప్రకృతిని పరిరక్షిద్దాం" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ డాక్టర్ గానుగపెంట రమేష్, రాష్ట్ర అధ్యక్షులు తాళిక్కాల్ వెంకటేశ్వర్లు, వివేకానంద ఫౌండేషన్ భూపతి రాజు, మాజీ సర్పంచ్ ముని రామయ్య, శ్రీనివాసులు, పార్లమెంట్ నియోజకవర్గ ఆర్గనైజేషన్ సెక్రటరీ కృష్ణవేణి, చంద్రశేఖర్, సంస్థ సభ్యులు లోకేష్, శివ, మోహిత్, తనీష్, కిరణ్, రామరావు, సుషాంత్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కార్యక్రమానికి సహకరించి మట్టి వినాయక విగ్రహాలను స్వీకరించారు.

# కరువు రైతులకు భరోసా

### - నష్టపోతున్న రైతులను పరామర్శించేందుకు నేడు సీపీఐ జాతీయ కార్యదర్శి కే. రామకృష్ణ పర్యటన

ప్యాపిలి,(పెన్ పవర్): ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి పంటలు నష్టపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులను పరామర్శించేందుకు సీపీఐ జాతీయ కార్యదర్శి కే. రామకృష్ణ మండలంలో కరువు పర్యటన నిర్వహించనున్నారని సీపీఐ మండల కార్యదర్శి మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా కరువు పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించి, నష్టపోయిన పంటలను పరిశీలించడంతో పాటు రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోనున్నారు. వర్షాలు సకాలంలో కురవకపోవడం, సాగునీటి కొరత, పెట్టుబడులు పెరగడం, పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారని మహేష్ ఆవేదన వ్యక్తం చేశారు. కరువు ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం తక్షణమే పంట నష్టపరిహారం అందించాలని, పంటల బీమా పరిహారం చెల్లించాలని, రైతుల రుణాలను పునర్వ్యవస్థీకరించి వడ్డీ భారాన్ని తగ్గించాలని సీపీఐ డిమాండ్ చేసింది. రైతుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే సీపీఐ ఆధ్వర్యంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కరువు పర్యటనకు రైతులు, కౌలు రైతులు పెద్ద



సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ నాయకులు పిలుపునిచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి 'సమాచార హక్కు' శక్తివంతమైన ఆయుధం

### - కాకినాడ జిల్లాలో చట్టాలపై విస్తృత అవగాహనకు కార్యాచరణ
### - ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జాతీయ సంయుక్త కార్యదర్శి కుప్పాల అజయ్ ప్రసన్నకుమార్‌తో జిల్లా ప్రతినిధుల సమావేశం

**తిరుపతి, పెన్ పవర్, సెప్టెంబర్ 13:**

ప్రజా సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించుకునేందుకు సమాచార హక్కు చట్టం అత్యంత శక్తివంతమైన ప్రజాస్వామ్య ఆయుధమని ఫోరమ్ ఫర్ ఆర్టీఐ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉన్న లోకాయుక్త, సమాచార హక్కు, మానవ హక్కులు తదితర ప్రజా ప్రయోజన చట్టాలపై ప్రతి ఒక్కరికీ విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. తిరుపతిలో ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జాతీయ సంయుక్త కార్యదర్శి కుప్పాల అజయ్ ప్రసన్నకుమార్తో కాకినాడ జిల్లా అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సభ్యుడు జట్ల శివశంకర్, పెద్దాపురం డివిజన్ అధ్యక్షుడు శాఖ సత్యనారాయణమూర్తి, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వాహకుడు పుల్ల మురళి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లాలో సంస్థ ప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రజల ఇబ్బందులు, సంస్థను మరింత బలోపేతం చేయాల్సిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజా సమస్యలను చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కరించుకునేలా జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు.

<u>విద్యార్థులకు సమాచార హక్కుపై అవగాహన</u>

కాకినాడ జిల్లా వ్యాప్తంగా ప్రతి విద్యార్థి, సంస్థ సభ్యుడు, సామాన్య పౌరుడికి సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. సమాచార హక్కు చట్టం అంటే ఏమిటి? దాని ద్వారా ఎలాంటి సమాచారం పొందవచ్చు? దరఖాస్తు ఎలా చేసుకోవాలి? ఎవరిని సమాచారాన్ని కోరాలి? సమాచారం అందకపోతే తదుపరి చర్యలు ఏమిటి? వంటి అంశాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించేందుకు కార్యాచరణ రూపొందించనున్నారు.



<u>చట్టంపై అవగాహనే ప్రజల బలం</u>

ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జాతీయ వ్యవస్థాపకులు పత్తిపాటి చంద్రమోహన్, జాతీయ గౌరవ అధ్యక్షులు, జాతీయ అధ్యక్షులు మట్ట ప్రసాద్, జాతీయ సంయుక్త కార్యదర్శి కుప్పాల అజయ్ ప్రసన్నకుమార్ మార్గదర్శకత్వంలో ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంచేందుకు నిరంతరం కృషి కొనసాగుతుందని ప్రతినిధులు తెలిపారు. సమాచార హక్కు చట్టం కేవలం సమాచారం పొందేందుకు మాత్రమే కాదు.. ప్రభుత్వ యంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు కూడా కీలకమైన ప్రజాస్వామ్య సాధనమని పేర్కొన్నారు. ప్రజలకు తమ హక్కులు, చట్టాలపై పూర్తి అవగాహన కల్పించి ప్రజా ప్రయోజనం కోసం నిరంతరం పనిచేయడమే ఫోరమ్ ఫర్ ఆర్టీఐ ప్రధాన లక్ష్యమన్నారు. "చట్టం తెలిసిన పౌరుడు ప్రశ్నిస్తాడు.. ప్రశ్నించే పౌరుడే తన హక్కును కాపాడుకుంటాడు" అని ప్రతినిధులు స్పష్టం చేశారు.

# బాల్ బ్యాడ్మింటన్‌లో చిత్తూరు జిల్లా జట్టు సత్తా



**- రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ స్థానం.. జాతీయ జట్టుకు శ్రీకాళహస్తి క్రీడాకారులు ఎంపిక**

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 13:**

ఉమ్మడి ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో సెప్టెంబర్ 11, 12, 13 తేదీల్లో నిర్వహించిన 11వ ఆంధ్ర రాష్ట్ర అంతర్ జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ సబ్‌జూనియర్ క్రీడా పోటీల్లో చిత్తూరు జిల్లా జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని సత్తా చాటింది. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి జట్టుకు ఎంపిక చేయగా, శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన క్రీడాకారులు కె. దర్శన్, ఎం. హేమంత్ జాతీయ జట్టుకు ఎంపిక కావడం విశేషం. వీరి ఎంపికతో శ్రీకాళహస్తి క్రీడా రంగంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. చిన్న పట్టణం నుంచి జాతీయ స్థాయికి ఎదిగిన క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి శ్రీకాళహస్తి ప్రాంతానికి, చిత్తూరు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి మండలం బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సీనియర్ క్రీడాకారులు చిత్తూరు జిల్లా విజేత జట్టును, జాతీయ జట్టుకు ఎంపికైన దర్శన్, హేమంత్‌లను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# గూడూరులో కాంగ్రెస్‌కు కొత్త సారథ్యం

**–కాంగ్రెస్ బలోపేతానికి సమష్టి కృషి చేయాలి –డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు – స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పాగా వేస్తాం. –గూడూరు నియోజకవర్గ –కన్వీనర్‌గా భీమవరపు నరసయ్య నరసయ్య**

**గూడూరు, పెన్ పవర్, సెప్టెంబర్,13:**దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని తిరుపతి పార్లమెంటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల గురవం బాబు పిలుపునిచ్చారు. ఆదివారం గూడూరు పట్టణంలోని ఓ ప్రైవేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్‌గా భీమవరపు నరసయ్యను ఆయన ప్రకటించారు. అనంతరం నరసయ్యను డిసిసి అధ్యక్షులు,నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు గురవం బాబు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని వీడి ఇతర పార్టీల్లోకి వెళ్లిన వారిని తిరిగి సమీకరించి,



సమన్వయంతో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. నూతన కన్వీనర్ భీమవరపు నరసయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీతోనే తన రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందని, తిరిగి కాంగ్రెస్‌లోకి రావడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలతో కలిసి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అద్యక్షులుబాల గురవం బాబు,రాష్ట్ర జవరల్ సెక్రటరి వెంకట నరసింహులు,జిల్లా డీ సి సి వైస్ ప్రెసిడెంట్ కరిముల్లా,జిల్లా డీ సి సి వైస్ ప్రెసిడెంట్ తుమ్మ దేవదానం,జిల్లా జనరల్ సెక్రటరి గండవరం రమేష్,జిల్లా అధికార ప్రతినిధి,గూడూరు నియోజకవర్గ ఇంచార్జి భీమవరపు నరసయ్య, పర్వతాల శ్రీనివాస్ గౌడ్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు నాయకుల ఫయాజ్, జిల్లా సెక్రటరీ గోపి,కాళహస్తి నియోకవర్గ ఇంచార్జి దామోదర్ రెడ్డి,గూడూరు పట్టణ అధ్యక్షుడు ఎండి గౌస్ బాషా,గూడూరు పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ ఇబ్రహీం,గూడూరు పట్టణ మైనారిటీ అధ్యక్షులు షేక్ ఖలీల్,గూడూరు పట్టణ యూత్ ప్రెసిడెంట్ ఎండి ఖిజర్ ఇతర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు .

# డీఎస్సీ ఎంపికల్లో ఎలాంటి అవకతవకలు జరగలేదు

## కష్టపడి ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులే వాస్తవాలు చెబుతున్నారు: ఎమ్మెల్యే డా.పాశిం సునీల్ కుమార్





**గూడూరు, పెన్ పవర్, సెప్టెంబర్,13:**
చిల్లకూరు మండలం: డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని వైసీపీ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్యమని గూడూరు ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అన్నారు. డీఎస్సీ ద్వారా ఎంపికైన అభ్యర్థులను కలిసి వారి ఎంపిక ప్రక్రియ, వారు పడిన కష్టం, ఎదుర్కొన్న పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బల్లవోలు గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ, భర్త సహకారంతో సంవత్సరాల తరబడి డీఎస్సీ కోచింగ్ తీసుకుని హిందీ పండిట్ ఉద్యోగం సాధించిన అభ్యర్థిని ఎమ్మెల్యే కలిశారు. ఉద్యోగం కోసం తాము ఎన్నో సంవత్సరాలు కష్టపడి కోచింగ్ తీసుకున్నామని, గత ఐదేళ్లుగా డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూసినా ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల కాలేదని అభ్యర్థి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కావడం, తాము ఉద్యోగాలు సాధించడం తమ కుటుంబాల్లో ఎంతో సంతోషాన్ని నింపిందన్నారు. అయితే తాము కష్టపడి సాధించిన ఉద్యోగాలపై వైసీపీ అసత్య ప్రచారం చేయడం బాధాకరంగా ఉందని పేర్కొన్నారు.
అదేవిధంగా చిల్లకూరు గ్రామంలో డీఎస్సీ ద్వారా ఎంపికై మ్యాథ్స్ టీచర్‌గా పనిచేస్తున్న అభ్యర్థిని కూడా ఎమ్మెల్యే కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంతో కష్టపడి చదివి ఉద్యోగం సాధించామని, తమ ఎంపికపై వైసీపీ చేస్తున్న ఆరోపణలు తీవ్రంగా బాధిస్తున్నాయని అభ్యర్థి తెలిపారు. ప్రమాదానికి గురైనప్పటికీ తన సోదరుడి సహాయంతో పరీక్షలకు హాజరై పరీక్షలు రాసి ఉద్యోగం సాధించానని వివరించారు.
డీఎస్సీ ఎంపికల్లో ఎలాంటి అవకతవకలు జరగలేదని, కష్టపడి చదివిన అర్హులైన అభ్యర్థులే ఉద్యోగాలు సాధించారని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తెలిపారు. గత ప్రభుత్వం డీఎస్సీ నిర్వహించడంలో విఫలమైందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డీఎస్సీ నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిందనే అక్కసుతోనే వైసీపీ అసత్య ప్రచారాలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. కష్టపడి ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల మనోభావాలను దెబ్బతీసేలా రాజకీయ ఆరోపణలు చేయడం సరికాదని ఎమ్మెల్యే అన్నారు.

# మట్టి వినాయకుని పూజిద్దాం..

## పర్యావరణ పరిరక్షించుకుందాము

### - గూడూరు జనసేన ఆధ్వర్యంలో మట్టి వినాయక - ప్రతిమలు పంపిణి







**గూడూరు, పెన్ పవర్, సెప్టెంబర్,13:**
మట్టి వినాయకుడిని పూజించడమంటే ప్రకృతిని ఆరాధించడమేనని జనసేన పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తీగల చంద్రశేఖర్ రావ్ అన్నారు. గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షనకు కృషి చేయాలని,విద్యార్థి దశ నుండే పర్యావరణ పరిరక్షణపై పిల్లలకు తల్లిదండ్రులు అవగాహన కల్పించాలన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాల్లో ఒకటైన పర్యావరణం పరిరక్షణ చేయాలనే ఉద్దేశంతోనే గత పదేళ్లుగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నామన్నారు. రోజురోజుకీ పర్యావరణం దెబ్బతింటుందని మట్టి వినాయకుని పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు మన వంతు బాధ్యత నిర్వర్తించినట్టు అవుతుందన్నారు. కులమతాలకతీతంగా అందరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. జనసేన పార్టీ గూడూరు నియోజకవర్గ నాయకులు కె.మోహన్ మాట్లాడుతూ ముందుగా గూడూరు పట్టణం ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి సంవత్సరం జనసేన పార్టీ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేస్తున్నామని. ప్రతి ఒక్కరూ వినాయక చవితి వేడుకలను పర్యావరణహితంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు విజయ్, సాయికిరణ్, అనిల్, శశి కుమార్,లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది : మంత్రి ఎన్ఎండి ఫరూక్

- నంద్యాల క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబాలకు చెక్కులు అందజేసిన మంత్రి ఫరూక్




**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 13**
తెలుగుదేశం పార్టీ కోసం నిరంతరం శ్రమించిన కార్యకర్తలను, వారి కుటుంబాలను తెలుగుదేశం పార్టీ ఎన్నడూ మరువదని, అన్నివేళలా అండగా నిలుస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు . నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయం నందు ప్రమాదవశాత్తు మరణించిన పార్టీ కార్యకర్తల కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం ద్వారా మంజూరైన ప్రమాద బీమా చెక్కులను మంత్రి ఫరూక్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ టీడీపీ పార్టీని నమ్ముకుని అహర్నిశలు పనిచేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవడమే టీడీపీ ధ్యేయమన్నారు. అకాల మరణం చెందిన కార్యకర్తల లోటు పార్టీకి తీరనిదని, వారి కుటుంబాలు ఆత్మస్థైర్యంతో నిలబడేందుకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ప్రమాద బీమా కింద రూ. 5 లక్షల (ముగ్గురికి 15 లక్షల రూపాయలు) ఆర్థిక సాయం సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
బీమా చెక్కులు అందుకున్న బాధిత కుటుంబాల వివరాలు:.
1) దివంగత అక్కమ్మల్ల సివయ్య కుటుంబం

నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 1 వ వార్డ్ ( ఇంటి నెంబర్ 24-32) దివంగత కార్యకర్త అక్కమ్మల్ల సివయ్య నామినీ అయిన వారి కుటుంబ సభ్యురాలు బంగారిగళ్ళ శాంతకుమారి కి రూ. 5,00,000/- (ఐదు లక్షల రూపాయల) బీమా చెక్కును అందజేశారు.
2) దివంగత బాల వెంకటరాహుల్ కుటుంబం
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 1 వ వార్డ్ ( ఇంటి నంబర్ . 7-300) దివంగత కార్యకర్త బాల వెంకటరాహుల్ నామినీ చంద్రకళ ఆవుల కి రూ. 5,00,000/- (ఐదు లక్షల రూపాయల) ప్రమాద బీమా చెక్కును అందజేశారు.
3)దివంగత మిట్నాల జగదీష్ కుమార్ కుటుంబం
నంద్యాల టౌన్ 17వ వార్డుకు చెందిన దివంగత కార్యకర్త మిట్నాల జగదీష్ కుమార్ భార్య మిట్నాల మునీశ్వరి కి రూ. 5,00,000/- (ఐదు లక్షల రూపాయల) ప్రమాద బీమా చెక్కును అందజేశారు..ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులతో పాటు టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి రామచంద్రరావు, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ నాగార్జున, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుమలత, 17వ వార్డు టిడిపి ఇంచార్జి రామ్ మద్దయ్య మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కృష్ణుడి ఊరేగింపు

**ప్యాపిలి,(పెన్ పవర్):**
త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితిఇందూ జ్ఞాన వేదిక ప్యాపిలి కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా ఆదివారం శ్రీకృష్ణుడి ప్రతిమ ఊరేగింపును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ నెల 4న పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయం సమీపంలో శ్రీకృష్ణుడి ప్రతిమను కొలువుదీర్చి ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం నిత్యపూజలు, భగవద్గీత శ్లోక పారాయణం నిర్వహించారు. వేడుకల్లో భాగంగా పదో రోజు ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శ్రీకృష్ణుడి ప్రతిమను పురవీధుల్లో ఊరేగించారు. అయ్యప్పస్వామి ఆలయం సమీపంలోని కృష్ణ వేదిక నుంచి ప్రారంభమైన ఊరేగింపు మెయిన్‌రోడ్డు, బస్టాండ్ వీధి, చిల్లకట్ట మీదుగా దిగువ వీధికి చేరుకుని తిరిగి కృష్ణుడి ప్రతిమ కొలువుదీరిన ప్రదేశానికి చేరుకుంది.
కార్యక్రమంలో ఏఎస్ఐ మురళీకృష్ణ, నల్లమేకలపల్లి టీడీపీ నాయకుడు సత్యం పాల్గొని స్వామికి కర్పూర హారతి ఇచ్చి పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకీని మోశారు.
త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితిఇందూ జ్ఞాన వేదిక మండల కమిటీ అధ్యక్షుడు బి.కేశవులు, సభ్యులు రమణ, జి.రాఘవ, మధు, చంద్ర, సురేష్, గోపాల్‌తో పాటు గుత్తి, డోన్, హుసేనపురం, జలదుర్గం, ఏనుగుమరి, మెట్టుపల్లి, కర్నూలు, కోటకొండ, నరసాపురం, తుగ్గలి తదితర ప్రాంతాల నుంచి సమితి సభ్యులు పాల్గొన్నారు. శ్రీకృష్ణుడి జన్మాష్టమి ఉద్దేశాన్ని ప్రజలకు తెలియజేయడంలో భాగంగానే ఊరేగింపు నిర్వహించినట్లు సమితి సభ్యులు తెలిపారు. ఈ ఊరేగింపుతో ప్యాపిలిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ముగిశాయి.



# పెట్రోల్ పోసుకొని మహిళ ఆత్మహత్య

మృతురాలి వివరాలు::
తాటిపర్తి శ్రీలత@ శిరీష
వైఫ్ ఆఫ్ శ్రీనివాసులు(లేట్ ),
వయస్సు :30 సంవత్సరాలు, కులం :వడ్డెర,
మిక్స్ కాలనీ, జొన్నవాడ.

**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 13.**
సీఐ శివరామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఫిర్యాదుదారుడి వివరాలు : తాటిపర్తి మల్లికార్జున సన్నాఫ్ వెంకయ్య, వయసు :55 సంవత్సరాలు, కులం: వడ్డెర, మిక్స్ కాలనీ, జొన్నవాడ. ఫిర్యాదు దారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతని కోడలు అయినటువంటి శిరీష ఆమె భర్త శ్రీనివాసులు కరోనా సమయంలో చనిపోయాడు అన్న ఉద్దేశంతో మనస్థాపానికి గురై ముభావంగా ఉంటూ వస్తున్నది, గతంలో రెండు పర్యాయాలు ఆత్మహత్య ప్రయత్నం కూడా చేసినది. ఈ క్రమంలో గత రాత్రి శిరీష వాళ్ళ ఇంటి పక్కన ఉన్నటువంటి వాళ్ళ చుట్టాలకు చెందినటువంటి ఖాళీ ఇంట్లో ఒంటిమీద డీజిల్ పోసుకొని తగల పెట్టుకొని చనిపోవడం జరిగినది, ఈ విషయమై సిఆర్ నో . 185/26,యూ / ఎస్.194 (డెత్ డ్యూ టు బౌన్స్) గా బుచ్చిరెడ్డిపాలెం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతున్నది. తెలిపారు





# కోవూరులో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ

- గాంధీ పార్కులో పొట్టి శ్రీరాములు గారి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి భావితరాలకు ఆయన గొప్పతనం తెలియాలనే ఉద్దేశంతో విగ్రహం ఏర్పాటు చేయడం గొప్ప పని ఎంపీ వేమిరెడ్డి
తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడి త్యాగం భావితరాలకు స్ఫూర్తి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి
- సొంత నిధులతో విగ్రహాన్ని ఏర్పాటు చేసిన గాదిరాజు అశోక్ అభినందనలు

**కోవూరు పెన్ పవర్ సెప్టెంబర్ 13.**
కోవూరు పట్టణంలోని గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఆదివారం సాయంత్రం నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. కోవూరు గాంధీ పార్కులో ఈ రోజు ఒక విగ్రహాన్ని మాత్రమే ఆవిష్కరించడం లేదని, తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం తన ప్రాణాలను అర్పించిన ఒక మహనీయుడి త్యాగాన్ని మన మధ్య శాశ్వతంగా నిలబెడుతున్నామని అన్నారు.
తెలుగు ప్రజలకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలనే లక్ష్యంతో పొట్టి శ్రీరాములు గారు 1952 అక్టోబర్ 19న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించి, 58 రోజుల పాటు తన ప్రాణాలను పణంగా పెట్టి పోరాడారని తెలిపారు. చివరకు ప్రాణత్యాగం చేసిన ఆయన త్యాగం దేశవ్యాప్తంగా ఉద్యమానికి కారణమైందని, ఆయన మరణించిన నాలుగు రోజుల్లోనే 1952 డిసెంబర్ 19న అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ గారు ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటును ప్రకటించారని పేర్కొన్నారు.



పొట్టి శ్రీరాములు గారి త్యాగాన్ని, ఆయన ఆశయాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఆయన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అమరావతిలో 58 అడుగుల 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైజ్'ను ఏర్పాటు చేయడం ద్వారా ఆయన త్యాగాన్ని గౌరవించారని గుర్తుచేశారు. సొంత నిధులతో అమరజీవి పొట్టి శ్రీరాములు గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన గాదిరాజు అశోక్ గారిని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అభినందించారు. ఇలాంటి మహనీయుల త్యాగాలను గుర్తుచేసే కార్యక్రమాలు భావితరాలకు మన చరిత్రను తెలియజేయడానికి ఎంతో అవసరమని అన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు గారి కుటుంబ సభ్యులు ఎంతో దూరం నుంచి ఈ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. పట్టుదలతో అమరజీవి పొట్టి శ్రీరాములు గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ప్రారంభోత్సవానికి తమను ఆహ్వానించిన గాదిరాజు అశోక్ అభినందించారు. పొట్టి శ్రీరాములు గారు మన జిల్లా వ్యక్తి అని, 1952లో మరణించినప్పటికీ ఇప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ఎంపీ అన్నారు. ఈ తరంలో చరిత్ర తెలుసుకునే ఆసక్తి తగ్గుతున్న నేపథ్యంలో, రాబోయే తరాలకు పొట్టి శ్రీరాములు గారి గొప్పతనం తెలియాలనే ఉద్దేశంతో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు.
ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంతలో ఇతరులకు మేలు చేయాలని, మానవత్వమే మనకు ముఖ్యమని ఎంపీ అన్నారు. మనం ఇతరులకు ఏది ఇస్తే అదే మనకు తిరిగి వస్తుందని కర్మ సిద్ధాంతం చెబుతుందని, అదే మార్గంలో తాము కూడా ప్రజలకు చేతనైన సేవ చేస్తున్నామని తెలిపారు. ప్రజల కోసం మనసుకు నచ్చిన పని చేయడం భగవంతుడి దయగా భావిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో శ్రీ పొట్టి శ్రీరాములు గారి మేనల్లుళ్లు హనుమంతురావు నరసింహారావు సత్యనారాయణ వీరాంజనేయులు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.




# పర్యావరణాన్ని పరిరక్షించే మట్టి వినాయకులనే పూజిద్దాం..

## గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 13**
పర్యావరణాన్ని పరిరక్షించేలా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని ప్రతిష్టించి పూజించాలని శ్రీ గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి పేర్కొన్నారు. గురు రాజ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకొని స్కూల్లో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. సందర్భంగా షేక్షావలి రెడ్డి మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజిస్తే ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో తయారుచేసిన వినాయకులను నిమజ్జనం చేస్తే ఎన్నో రకాల హాని జరిగే అవకాశం ఉందని చెప్పారు. అందువల్ల ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని చెప్పారు.

## గోపవరం గ్రామంలో పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్...

### - 130 మద్యం బాటిళ్లు, 08 బీరు బాటిళ్లు స్వాధీనం.....





**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 13**

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీస్ ఆదేశాలమేరకు, నంద్యాల సబ్ డివిజన్ ఎస్పి సుష్మిత ఐపీస్ సూచనలతో ఈరోజు ఉదయం మహానంది మండలం గోపవరం గ్రామంలో మహానంది సబ్ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి మరియు వారికి సిబ్బంది సహకారంతో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానాస్పద వ్యక్తులు, ప్రదేశాలు, నివాస ప్రాంతాలు తదితర ప్రాంతాల్లో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో గోపవరం మెట్ట వద్ద ఉన్న చిన్న ఈశ్వరయ్య హోటల్ సమీపంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం బాటిళ్లు కలిగి విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 130 మద్యం బాటిళ్లు (180 ఎం.ఎల్), 08 బీరు బాటిళ్లు (650 ఎం.ఎల్) స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై మహానంది పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు. అక్రమ మద్యం విక్రయాలు, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు ఎటువంటి అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినా వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు లేదా 100/112 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు. అనంతరం గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై అందరూ అప్రమత్తంగా ఉండాలని రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు, మహిళలు చిన్నారులపై జరిగే అఘాయిత్యాలు కొత్త చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.

## మున్సిపల్ ఎన్నికల్లో కూటమి నేతలు

### సమన్వయంతో విజయ ఢంకా మోగించాలీ

### - అభ్యర్థుల విజయానికి సైనికుల్లా పనిచేయాలి.



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 13**

మున్సిపల్ ఎన్నికల్లో కూటమి నేతలు సమన్వయంతో విజయ ఢంకా మోగించాలని మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత పేర్కొన్నారు. నంద్యాల అర్.అండ్.బి అతిథి గృహంలో కూటమి పార్టీ జిల్లా అధ్యక్షుల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత ముఖ్య అతిథులుగా హాజరైన సమావేశానికి నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు, జన సేన ఎన్నికల కమిటీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల మున్సిపల్ ఎన్నికల్లో కూటమి నేతలు సమన్వయంతో విజయ ఢంకా మోగించాలని అన్నారు. కూటమి అభ్యర్థులు విజయానికి ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలన్నారు. నంద్యాల మున్సిపల్ పీఠంపై జండా ఎగురవేయడానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ నిలబడే అభ్యర్థులు వివరాలు, వార్డులో వారికి ఉన్న పట్టు తదితర అంశాలపై చర్చించారు. అధిష్టానం నిర్ణయం మేరకు వార్డుల్లో గెలిచే అభ్యర్థులకే ప్రాధాన్యత ఇస్తున్నారు. వార్డుల్లో కూటమి లోని ఏ పార్టీ అభ్యర్థి పోటీలో నిలబడినా కలిసి కట్టుగా అభ్యర్థి విజయానికి కృషి చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకమైన ఎన్నికలు కావడంతో అన్ని ప్రాంతాల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కూటమి నేతలు అన్ని విధాలుగా అభ్యర్థుల విజయానికి కావలసిన కార్యాచరణ రూపొందిస్తున్నారని అన్నారు. నోటిఫికేషన్ వివడిన వెంటనే కూటమి నేతలు అందరూ కలిసి ఆయా వార్డుల్లో అభ్యర్థుల బలా బలాలు బేరీజు వేసుకొని అందరికీ సముచిత న్యాయం కల్పిస్తామన్నారు. అభ్యర్థులు కూటమి చేపట్టిన అభివృద్ధిని ప్రజల్లోకి లోతుగా తీసుకొని పోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి సత్తా చాటుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కొండవీడు ఘాట్‌రోడ్డులో తప్పిన పెను ప్రమాదం

### - కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొన్న స్కూల్ బస్సు

**చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, సెప్టెంబర్ 13:**

ఎడ్లపాడు మండలం కొండవీడు ఘాట్‌రోడ్డులో ఓ పాఠశాల బస్సు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొట్టడంతో తృటిలో ఘోర ప్రమాదం తప్పింది. సత్తెనపల్లికి చెందిన బస్సు విద్యార్థులతో వెళ్తుండగా, ఘాట్‌రోడ్డులోని ఓ ప్రమాదకర మలుపు వద్ద అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్‌ను బలంగా ఢీకొట్టింది. ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసమైనప్పటికీ, ఆ సమయంలో విద్యుత్ సరఫరా వెంటనే నిలిచిపోవడం వల్ల ఎలాంటి షార్ట్ సర్క్యూట్ జరగలేదు, దీనితో పెను ప్రాణనష్టం తప్పింది. ప్రమాద శబ్దం విన్న వెంటనే స్థానికులు స్పందించి, బస్సులో భయాందోళనలకు గురైన చిన్నారులను సురక్షితంగా కిందకు దించారు. ఈ ఘటనలో కొందరు విద్యార్థులకు స్వల్ప గాయాలైనప్పటికీ, ప్రాణాపాయం లేకపోవడంతో తల్లిదండ్రులు, యాజమాన్యం ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, డ్రైవర్ నిర్లక్ష్యమా లేక బ్రేక్ ఫెయిల్యూరా అన్న కోణంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ద

# నేరప్రవృత్తిని వీడి సత్ప్రవర్తనతో జీవించాలి....



- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు....
-నంద్యాల జిల్లా వ్యాప్తంగా రౌడీషీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులకు పోలీసుల కౌన్సెలింగ్....

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 13**

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీస్ ఆదేశాలమేరకు జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీషీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, చెడు నడత కలిగిన వ్యక్తులను పోలీసు అధికారులు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇకపై ఎటువంటి నేరాలకు పాల్పడకుండా, నేరప్రవృత్తికి స్వస్తి పలికి సత్ప్రవర్తనతో జీవించాలని పోలీసులు సూచించారు. చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించాలని హితవు పలికారు.
అనంతరం వారి ప్రస్తుత జీవన విధానం, కుటుంబ పరిస్థితులు, జీవనోపాధి కోసం నిర్వహిస్తున్న వృత్తులు తదితర వివరాలను పోలీసు అధికారులు అడిగి తెలుసుకున్నారు. చట్టబద్ధమైన జీవనోపాధిని కొనసాగిస్తూ ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు.

**నిరంతరం పోలీసుల నిఘా**

రౌడీషీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులు ఇకపై ఎటువంటి అసాంఘిక లేదా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా పోలీసుల నిరంతర నిఘా ఉంటుందని అధికారులు స్పష్టం



చేశారు. పోలీసుల సూచనలు, హెచ్చరికలను పట్టించుకోకుండా తిరిగి నేరాలకు లేదా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే బైండోవర్ కేసులు నమోదు చేయడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో పీడీ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.
జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, నేర నియంత్రణలో భాగంగా పోలీసులు చేపడుతున్న చర్యలకు ప్రజలు సహకరించాలన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే పూజిద్దాం





- 3,000 మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ
- మట్టి వినాయకుడి నిమజ్జనం అనంతరం మొక్కను నాటాలి
- ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబరు 13**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నంద్యాల జిల్లా యంత్రాంగం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సంయుక్తంగా జిల్లాలో 3,000 మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. ఆదివారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ భవనం సమీపంలో ఉన్న రెవెన్యూ క్లినిక్ వద్ద ప్రజలకు జిల్లా కలెక్టర్ స్వయంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ( పి.ఓ.పి), రసాయన రంగులతో తయారు చేసే వినాయక విగ్రహాల నిమజ్జనం వల్ల నీటి వనరులు కలుషితమై పర్యావరణానికి హాని కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతగా వ్యవహరించి మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే పూజించాలని ఆమె పిలుపునిచ్చారు. మట్టి వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ప్రత్యేకంగా నీటి వనరులను వినియోగించాల్సిన అవసరం లేకుండా, ఇంటివద్దే ఒక పూలకుండీలో నిమజ్జనం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నిమజ్జనం పూర్తయిన అనంతరం అదే కుండీలో ఒక మొక్కను నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆమె కోరారు.
గణేష్ మండపాల నిర్వాహకులు భద్రతా నిబంధనలు పాటించాలి
జిల్లాలో గణేష్ మండపాల నిర్వాహకులు సంబంధిత అధికారులు, ఉత్సవ కమిటీలు జారీ చేసే సూచనలు, భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు.



విద్యుత్ లైన్ల విషయంలో ప్రత్యేక అప్రమత్తత వహించాలని, విద్యుత్ తీగలను కర్రలతో నెట్టడం వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. ఏదైనా చిన్న సమస్య ఎదురైనా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. వినాయక చవితి పండుగను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో, పర్యావరణహితంగా ఘనంగా నిర్వహించుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

<u>ప్రజల సహకారంతోనే పర్యావరణ పరిరక్షణ</u>

కాలుష్య నియంత్రణ మండలి అధికారి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాలుష్య నియంత్రణ మండలి చేపడుతున్న చర్యలకు ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ సంవత్సరం వర్షాలు తక్కువగా ఉన్న నేపథ్యంలో నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, సాధ్యమైనంత వరకు ఇంటివద్దే మట్టి వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్, కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్, మెంబర్ సెక్రటరీల సూచనలు, ఆదేశాల మేరకు మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు

# మట్టి వినాయకులతో పర్యావరణ పరిరక్షణ



-దకలెక్టర్ చేతుల మీదుగా మట్టి గణపతి ప్రతిమల పంపిణీ
- విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో పర్యావరణహిత కార్యక్రమం

**బాపట్ల, సెప్టెంబర్ 13 (పెన్ పవర్) :**

పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ లక్ష్యంగా అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో పలుచోట్ల మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. వినాయక చవితి సందర్భంగా పర్యావరణహిత మట్టి గణపతి ప్రతిమలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పట్టణంలోని భావనారాయణ స్వామి ఆలయం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ తన చేతుల మీదుగా ప్రజలకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. అనంతరం విన్నకోట సురేష్ ప్రత్యేకంగా రూపొందించిన పెద్ద మట్టి వినాయక ప్రతిమను కలెక్టర్‌కు అందజేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ప్రతిమల వల్ల నీటి వనరులు కలుషితం కావడంతో పాటు పర్యావరణానికి హాని కలిగే అవకాశం ఉన్నందున, ప్రజలు మట్టి వినాయక ప్రతిమలను వినియోగించాలని నిర్వాహకులు సూచించారు. భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు. అనంతరం బాపట్ల పట్టణ సీఐ రాంబాబు, తహసీల్దార్ షాలిమా చేతుల మీదుగా కూడా పలువురికి మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అఖండ ఫౌండేషన్ ప్రతినిధులు వంగపాటి శివయ్య, చేజర్ల సతీష్, గొర్ల ఆంజనేయులు, ఎనుముల సుధాకర్ రెడ్డి, పులిగడ్డ శ్యాం ప్రసాద్, జనసేన పార్టీ నాయకులు గొట్టిపాటి శ్రీకృష్ణ, అంజనేష్ తదితరులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని మట్టి వినాయక ప్రతిమలను అందించిన విన్నకోట సురేష్‌ను పలువురు అభినందించారు.



# వినాయక పందిళ్ళ వద్ద పర్యవేక్షణ తప్పనిసరి

- రాత్రి 10 గంటల తర్వాత ఎటువంటి అనుమతులు లేవు - అనుకోని జరిగితే కమిటీ వారిదే బాధ్యత - చల్లపల్లి ఎస్సై దుర్గ ఆంజనేయులు

**చల్లపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 13**

వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని చల్లపల్లి ఎస్సై డి. దుర్గా ఆంజనేయులు సూచించారు. మండల పరిధిలో సుమారు 60 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వినాయక పందిళ్ల వద్ద నిర్వాహకులు నిరంతరం అందుబాటులో ఉండాలని, భద్రతా పరంగా అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్సై సూచించారు. ఉత్సవాలకు వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.రాత్రి 10 గంటలలోపు కార్యక్రమాలను ముగించుకోవాలని, డీజేలు పెట్టి అధిక శబ్దంతో ప్రజలకు అసౌకర్యం కలిగించవద్దని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరైనా వ్యవహరిస్తే ఉపేక్షించే అవకాశం లేదని హెచ్చరించారు.వినాయక చవితి సందర్భంగా పందిళ్ల నిర్వాహకులు పోలీసులకు సహకరించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా వేడుకలను సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్సై కోరారు. చల్లపల్లి మండల ప్రజలందరికీ వినాయక చవితి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థి భవితకు అందమైన చేతిరాతే బంగారు బాట

- బాపట్లలో 40 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉచిత క్యాలిగ్రఫీ శిక్షణ
- రాష్ట్రవ్యాప్తంగా 152 శిక్షణ తరగతులు.. 94 వేల మంది విద్యార్థులు, 7,350 మంది ఉపాధ్యాయులకు శిక్షణ

**బాపట్ల, సెప్టెంబర్ 13, (పెన్ పవర్) :**

అందమైన చేతిరాతే విద్యార్థి భవిష్యత్తుకు బంగారు బాట అని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, క్యాలిగ్రఫీ టీం లీడర్ వి. రామ్మోహన్ రావు అన్నారు. బాపట్ల సరస్వతి మెమోరియల్ గవర్నమెంట్ బాలికల ఉన్నత పాఠశాలలో రెండు రోజులపాటు ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉచిత చేతిరాత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 40 మంది ఉపాధ్యాయులు శిక్షణలో పాల్గొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 152 శిక్షణ తరగతుల ద్వారా సుమారు 94 వేల మంది ప్రభుత్వ విద్యార్థులు, 7,350 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ అందించినట్లు రామ్మోహన్ రావు తెలిపారు. శిక్షణకు ముందు ప్రీ టెస్ట్,





అనంతరం పోస్ట్ టెస్ట్ నిర్వహించి ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. శిక్షణ పొందిన ప్రతి ఉపాధ్యాయుడికి 10 లూసిడా హ్యాండ్‌రైటింగ్ శిక్షణ పుస్తకాలను ఉచితంగా అందించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేతిరాతను మెరుగుపరచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు. "నుదుటి రాత రాసేది బ్రహ్మ.. చేతిరాత మార్చేది గురుబ్రహ్మ", "చేతిరాతేవిద్యార్థి భవిత" అనే నినాదాలతో ప్రభుత్వ బడుల బలోపేతానికి క్యాలిగ్రఫీ ఉద్యమాన్ని కొనసాగిస్తున్న రామ్మోహన్ రావు బృందాన్ని ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.

## పట్టణంలో రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్

- నేర కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచన..
- ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



**చిలకలూరిపేట , పెన్ పవర్, సెప్టెంబర్ 13:**

పల్నాడు అడిషనల్ ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆదేశాల మేరకు జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా చిలకలూరిపేట అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు పోలీసులు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, చెడు నడతకు పాల్పడుతున్న వారు తమ నేర ప్రవృత్తిని విడనాడాలని పోలీసులు సూచించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పూర్తిగా దూరంగా ఉంటూ, సత్ప్రవర్తనతో సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని హితవు పలికారు.

పోలీసుల సూచనలు, హెచ్చరికలను పెడచెవిన పెట్టి తిరిగి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని అధికారులు స్పష్టం చేశారు. అలాంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని పోలీసులు స్పష్టం చేశారు.

## వినాయక నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు



- వాడరేవు, రామాపురం బీచ్ ప్రాంతాల్లో అధికారుల పరిశీలన
- కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి సూచనల మేరకు రెవెన్యూ, పోలీస్ శాఖల సంయుక్త పరిశీలన

**చీరాల, సెప్టెంబర్ 13, (పెన్ పవర్) :**

రేపటి నుంచి జరగనున్న వినాయక నిమజ్జన కార్యక్రమాల నేపథ్యంలో బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి సూచనల మేరకు చీరాల ఆర్డీఓ ఎస్. నరసింహారావు, చీరాల ఎమ్మార్వో గోపికృష్ణ, చీరాల సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఎం.డి. మోయిన్, రూరల్ సీఐతో పాటు పోలీస్, రెవెన్యూ శాఖల సిబ్బంది ఆదివారం వాడరేవు, రామాపురం బీచ్ ప్రాంతాలను సందర్శించి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా నిమజ్జనానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చేపట్టాల్సిన ప్రత్యేక ఏర్పాట్లపై అధికారులు సమీక్షించారు. నిమజ్జన ప్రాంతాల్లో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల నిర్వహణ, భక్తుల రాకపోకలకు సంబంధించి అవసరమైన చర్యలు ముందస్తుగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు.వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా జరిగేలా పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

## పేట మున్సిపాలిటీలో వార్డుల పునర్విభజన




**చిలకలూరిపేట , పెన్ పవర్, సెప్టెంబర్ 13:**

చిలకలూరిపేట పట్టణ మున్సిపల్ వార్డుల డీలిమిటేషన్ (పునర్విభజన) జాబితా ప్రకారం పట్టణాన్ని మొత్తం 48 వార్డులుగా విభజించారు. ఈ జాబితాలో ప్రతి వార్డు పరిధిలోని డోర్ నంబర్లు, ఆ వార్డు జనాభా మరియు ఓటర్ల వివరాలను స్పష్టంగా పొందుపరిచారు.

**మొత్తం జనాభా మరియు ఓటర్లు**

తాజాజాబితాప్రకారంచిలకలూరిపేట మున్సిపాలిటీ పరిధిలో మొత్తం జనాభా 1,01,398 గా నమోదు అయింది. అలాగే మున్సిపాలిటీ పరిధిలో మొత్తం ఓటర్ల సంఖ్య 86,460 గా నిర్ధారించారు.జాబితాలోని గణాంకాలను పరిశీలిస్తే, 46వ వార్డులో అత్యధికంగా 2,495 మంది జనాభా ఉన్నారు. అదేవిధంగా 16వ వార్డు మరియు 45వ వార్డుల్లో 2,450 చొప్పున జనాభా ఉన్నారు. ఇక అత్యల్ప జనాభా విషయానికి వస్తే, 35వ వార్డులో 1,700 మంది మాత్రమే ఉన్నారు.ఓటర్ల పరంగా చూస్తే, 16వ వార్డులో అత్యధికంగా 2,298 మంది ఓటర్లు నమోదు అయ్యారు. మరోవైపు 20వ వార్డులో అత్యల్పంగా కేవలం 1,219 మంది ఓటర్లు మాత్రమే ఉన్నారు. సగటున మెజారిటీ వార్డులలో 1,500 నుంచి 2,000 మధ్య ఓటర్లు ఉండేలా ఈ డీలిమిటేషన్ ప్రక్రియ జరిగింది.ఒకటో వార్డు మొదలుకొని 48వ వార్డు వరకు ప్రతి ఇంటిని పకడ్బందీగా డోర్ నంబర్ల ఆధారంగా వార్డుల్లోకి చేర్చారు. ఉదాహరణకు 1వ వార్డు పరిధిలోకి 1-1 నుండి 1-90 వరకు మరియు 1-795 నుండి 1-1289 వరకు ఉన్న డోర్ నంబర్లను చేర్చగా, 48వ వార్డులో 1-91 నుండి 1-509 వరకు ఉన్న ఇళ్లను చేర్చారు. ఈ విభజన ఆధారంగానే భవిష్యత్తులో స్థానిక పరిపాలన మరియు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

## అండర్-15 బాలికల రగ్బీలో లిటిల్ ఏంజెల్స్ జట్టు విజయం

- బాపట్లలో హోరాహోరీగా అస్మిత రగ్బీ పోటీలు
- 14 జట్ల మధ్య పోటీ.. విజేతలకు కప్పులు, మెడల్స్, ప్రతిభా పత్రాలు

**బాపట్ల, సెప్టెంబర్ 13, (పెన్ పవర్) :**

స్థానిక అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన అస్మిత అండర్-15 బాలికల రగ్బీ పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి. మొత్తం 14 జట్లు పాల్గొన్న ఈ పోటీలను బాపట్ల టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్. రాంబాబు రగ్బీ బంతిని క్రీడాకారులకు అందించి ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ రాంబాబు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థినుల శారీరక, మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. జిల్లాలోని మారుమూల గ్రామాల నుంచి బాలికలు రగ్బీ క్రీడల్లో పాల్గొనడం




అభినందనీయమన్నారు. క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదగాలంటే క్రమశిక్షణతో పాటు నిరంతర సాధన, కఠోర శ్రమ అవసరమని సూచించారు. క్రీడాకారులు ఉన్నత స్థాయికి చేరుకుని జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.హోరాహోరీగా సాగిన పోటీల్లో లిటిల్ ఏంజెల్స్ స్కూల్ జట్టు ప్రథమ స్థానంలో నిలిచి విజేతగా నిలిచింది. మాలతి జట్టు ద్వితీయ స్థానం, పొన్నూరుకు చెందిన చిల్డ్రన్ హైస్కూల్ జట్టు తృతీయ స్థానం సాధించాయి.అనంతరం జరిగిన బహుమతుల ప్రదానోత్సవంలో బాపట్ల టౌన్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.కె. నస్రీన్, సీఐటీయూ నాయకులు కె. శరత్, మహిళా ఫిజికల్ డైరెక్టర్ మాలతి విజేతలకు కప్పులు, మెడల్స్, ప్రతిభా పత్రాలను అందజేశారు. టోర్నమెంట్ కాంపిటీషన్ మేనేజర్ వి. సుమంత్, రెఫరీలు బాలాజీ, చైతన్య, అనిల్, సాల్మన్, సుధీర్, జ్యోతి బాబు, లిటిల్ ఏంజెల్స్ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు గోపి, అబ్దుల్లా, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షం వస్తే జలమయం

- లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అధికారుల నిర్లక్ష్యం





**చిలకలూరిపేట , పెన్ పవర్, సెప్టెంబర్ 13:**

చిలకలూరిపేట : కొమరవెల్లిపాడులోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా వర్షం పడిన ప్రతిసారీ ఆలయం జలమయమవుతోంది. ఏకంగా వర్షపు నీరు గర్భగుడిలోకి చేరుతున్నా సంబంధిత అధికారులు, ఈవో ఏమాత్రం పట్టించుకోకపోవడం పట్ల భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకునే ఈ పవిత్ర ఆలయంలో కనీస వసతులు లేకపోవడంతో.. ఉదయం జరగాల్సిన దీపారాధన సహా నిత్య పూజా కార్యక్రమాలకు తీవ్ర ఆటంకం కలుగుతోందని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గర్భగుడిలోకి నీరు చేరుతున్న విషయం తెలిసినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారుల తీరును భక్తులు తీవ్రంగా తప్పుబడుతున్నారు. ఇప్పటికైనా దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు స్పందించి, ఆలయంలోకి వర్షపు నీరు రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని, ఆలయ పరిశుభ్రతతో పాటు నిత్య పూజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

## బస్టాండ్‌లో వినాయక మండపం.. ప్రయాణికులకు ఇబ్బందులపై చర్చ

- బస్సు షెల్టర్ వినియోగానికి అంతరాయం.. రోడ్డుపైనే వేచి చూస్తున్న ప్రయాణికులు
- ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో విద్యుత్ అలంకరణలపై స్థానికుల ఆందోళన.. అనుమతులపై అధికారుల వివరణకు ఎదురుచూపు

**వేటపాలెం, సెప్టెంబర్ 13, (పెన్ పవర్) :**

వినాయక చవితి సందర్భంగా పందిళ్లపల్లి గ్రామంలోని బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం కారణంగా ప్రయాణికులకు కొంత అసౌకర్యం ఏర్పడుతోందని స్థానికులు చెబుతున్నారు. భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు ఉండాలని వారు కోరుతున్నారు.బస్టాండ్‌లో ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్‌ను పూర్తిస్థాయిలో వినియోగించుకునే అవకాశం లేకపోవడంతో కొందరు ప్రయాణికులు రోడ్డుపైనే బస్సుల కోసం వేచి ఉండాల్సి వస్తోందని స్థానికులు తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులకు కొంత అసౌకర్యం కలుగుతోందని పేర్కొన్నారు.మండపం పరిసరాల్లో వాహనాల రాకపోకలకు కూడా ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా నిర్వాహకులు, సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

**విద్యుత్ భద్రతపై స్థానికుల సూచన**

మండపానికి సమీపంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో పాటు విద్యుత్ అలంకరణలు ఏర్పాటు చేయడంతో భద్రతా చర్యలపై స్థానికులు దృష్టి సారించాలని కోరుతున్నారు. విద్యుత్ ఏర్పాట్ల విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా



ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చూడాలని సూచిస్తున్నారు.

**అనుమతులపై స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి**

బస్టాండ్ పరిధిలో మండపం ఏర్పాటుకు సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయా, ఉంటే ఏ నిబంధనల ప్రకారం అనుమతులు మంజూరు చేశారనే విషయంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

వేడుకలు ప్రశాంతంగా, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జరిగేలా పోలీసులు, ఆర్టీసీ, ఇతర సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. భక్తి కార్యక్రమాలతో పాటు ప్రయాణికుల సౌకర్యం, ప్రజల భద్రతకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని వారు





కోరుతున్నారు.

## ఆసుపత్రికి వెళ్లి వస్తుండగా ఆటో బోల్తా పలువురికి గాయాలు



**చిలకలూరిపేట , పెన్ పవర్, సెప్టెంబర్ 13:**

పట్టణంలోని పోలిరెడ్డిపాలెం బ్రిడ్జి వద్ద జాతీయ రహదారిపై ఆదివారం ఆటో బోల్తా పడి పలువురికి గాయాలయ్యాయి. ఒంగోలు సమీపంలోని ఈతముక్కలకు చెందిన వూట్ల రాజేశ్వరి(24) క్యాన్సర్ చికిత్స కోసం కుటుంబ సభ్యులతో కలిసి మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రికి వెళ్లి, తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.తిరుగు ప్రయాణంలో ఆటో డ్రైవర్ నిద్రమత్తులో ఉండటంతో, రాజేశ్వరి భర్త అశోక్(32) ఆటో డ్రైవింగ్ చేశాడు. పోలిరెడ్డిపాలెం వద్ద బైపాస్, సర్వీస్ రోడ్డు మార్గాల మధ్య గందరగోళానికి గురైన అశోక్.. ఒక్కసారిగా సడన్ బ్రేక్ వేయడంతో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది.ఈ ఘటనలో మద్రిపూడి సుశీల(52) తల, కాళ్లకు తీవ్ర గాయాలు కాగా, డ్రైవర్ తో పాటు అశోక్, రాజేశ్వరిలకు సైతం గాయాలయ్యాయి. గమనించిన వాహనదారులు, 108 సిబ్బంది వెంటనే స్పందించి క్షతగాత్రులను చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at 38/291-6, Sreerama nagar colony, Near Central prison, KADAPA CITY, KADAPA DISTRICT, ANDHRAPRADESH-516002, Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2231, editorpenpower@gmail.com

# బ్రిక్స్ గురించి జెన్ జెడ్ ఏమనుకుంటోంది?






**హైదరాబాద్ పెన్ పవర్:** ఢిల్లీ వేదికగా జరుగుతున్న 'బ్రిక్స్ సమ్మిట్' కేవలం అంతర్జాతీయ దౌత్య చర్చలకే పరిమితం కాకుండా.. సోషల్ మీడియాలోనూ సంచలనం సృష్టిస్తోంది. ప్రపంచ దేశాల అధినేతలు భారత్‌కు తరలిరావడంతో రాజధాని ఢిల్లీకి గ్లోబల్ లుక్ వచ్చింది. ఈ నేపథ్యంలో ఈ గ్లోబల్ ఈవెంట్‌పై ఓ జెన్ జెడ్ యువతి వ్యక్తం చేసిన అభిప్రాయాలు ప్రస్తుతం నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

**'గ్లోబల్ వైబ్' ఆకట్టుకుంటోంది**

అంతర్జాతీయ రాజకీయాలు, దౌత్య వ్యూహాల కంటే కూడా సమ్మిట్ వల్ల దేశంలో కనిపిస్తున్న ప్రత్యేకమైన వాతావరణం తనకు ఎంతో నచ్చిందని ఆ యువతి తెలిపింది. ప్రపంచ వేదికపై భారత్ కేంద్ర బిందువుగా మారడం.. విదేశీ అధినేతల రాకతో దేశ రాజధానికి అంతర్జాతీయ మెరుపులు రావడం భారతీయులకు గర్వకారణమని పేర్కొంది.

**సంస్కృతి, ఆతిథ్యానికి ప్రపంచ స్థాయి గుర్తింపు**

బ్రిక్స్ వంటి అంతర్జాతీయ వేదికలు కేవలం ఆర్థిక, రాజకీయ ఒప్పందాలకే కాకుండా భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను చాటి చెప్పడానికి గొప్ప అవకాశమని ఆమె అభిప్రాయపడింది. విదేశీ ప్రతినిధులకు భారతీయ ఆతిథ్య పరిమళాలు అందడంతో పాటు మన దేశ వైవిధ్యం ప్రపంచానికి మరింత దగ్గరవుతుందని వ్యాఖ్యానించింది.

**పెరుగుతున్న భారత్ గ్లోబల్ ఇమేజ్**

ప్రపంచంలో భారత్ పాత్ర రోజురోజుకూ కీలకమవుతోందనడానికి ఈ సమ్మిట్ ఒక నిదర్శనమని యువతి స్పష్టం చేసింది. అంతర్జాతీయ స్థాయిలో దేశ ఇమేజ్ పెరగడం యువతలో కూడా కొత్త ఉత్సాహాన్ని నింపుతోందని ఆమె మాటల ద్వారా వ్యక్తమవుతోంది.

**సోషల్ మీడియాలో చర్చగా మారిన 'బ్రిక్సం' క్వశ్చన్**

ఈ ఇంటర్వ్యూలో ఆసక్తికరమైన మరో ఘట్టం చోటుచేసుకుంది. 'బ్రిక్సం' లో ఎన్ని దేశాలు ఉన్నాయని ప్రశ్నించగా ఆ యువతి "11 దేశాలు" అని సమాధానమిచ్చింది. ఈ క్లిప్ సోషల్ మీడియాలో రీల్స్‌గా మారి వైరల్ అయింది. బ్రిక్స్ సాంకేతిక, ఆర్థిక వివరాలపై పూర్తి అవగాహన లేకపోయినా... దేశ ప్రతిష్ఠ, సంస్కృతి, గ్లోబల్ వైబ్‌ను ఆమె ఆస్వాదించిన తీరు నెటిజన్లను ఆకట్టుకుంది.

**జెన్ జెడ్ కొత్త కోణం**

సంప్రదాయ రాజకీయ విశ్లేషణలకు అతీతంగా జెన్ జెడ్ అంతర్జాతీయ ఈవెంట్లను ఎలా చూస్తోందో ఈ సంఘటన నిరూపిస్తోంది. దేశ భవిష్యత్తు, బ్రాండ్ ఇమేజ్, గ్లోబల్ ప్రెజెన్స్ వంటి అంశాలకు నేటి తరం ఎంత ప్రాధాన్యత ఇస్తోందో చెప్పడానికి ఈ యువతి కామెంట్స్ ఒక ఉదాహరణగా నిలిచాయి.

# పవన్‌కు కేరళ సీఎం థ్యాంక్స్.. అసలు కథ ఇదే!





**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కేరళ పర్యటన ఇప్పుడు రాజకీయ అంశాల కంటే మరో కారణంతో ఆసక్తికరంగా మారింది. ఆయుర్వేద చికిత్స కోసం కేరళను ఎంచుకున్న పవన్.. అక్కడి ప్రజల ఆతిథ్యం, ఆలయాల ప్రత్యేకతను ప్రశంసించడంతో కేరళ సీఎం వీడీ సతీశన్ స్పందించారు. పవన్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.

అయితే ఈ మొత్తం వ్యవహారాన్ని కేవలం ఇద్దరు రాజకీయ నేతల మధ్య జరిగిన సోషల్ మీడియా సంభాషణగా చూడాల్సిన అవసరం లేదు. పవన్ పర్యటన ద్వారా కేరళకు మరోసారి 'వెల్‌నెస్ డెస్టినేషన్'గా ప్రచారం లభించిందనే కోణం కూడా ఇప్పుడు చర్చకు వస్తోంది.

**రాజకీయ భేదాలకు అతీతంగా సాగిన పలకరింపు**

పవన్ కల్యాణ్ తన కేరళ పర్యటన అనుభవాలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. అక్కడి ప్రజలు చూపిన ఆప్యాయత, దయ, ఆతిథ్యం తనను ఆకట్టుకున్నాయని తెలిపారు. అలాగే త్రిప్రయార్ శ్రీరామ స్వామి, గురువాయూర్ శ్రీకృష్ణ, మామ్మియూర్ శ్రీ మహాదేవ, చెట్టికుళంగర శ్రీ భగవతి అమ్మ ఆలయాలను సందర్శించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ పర్యటన తనకు భక్తి, శాంతి, ప్రశాంతతను అందించిందని పవన్ పేర్కొన్నారు. తనకు సహకరించిన కేరళ సీఎం వీడీ సతీశన్, రాష్ట్ర ప్రభుత్వానికి కూడా కృతజ్ఞతలు తెలిపారు.

పవన్ వ్యాఖ్యలకు సతీశన్ స్పందిస్తూ.. విశ్రాంతి, కోలుకోవడానికి కేరళను ఎంచుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. కేరళ ప్రజల ఆప్యాయత, పురాతన ఆలయాల దర్శనం పవన్‌కు ప్రశాంతతను అందించాయని తెలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. పవన్ పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ మరోసారి ఆయనకు కేరళలో ఆతిథ్యం ఇవ్వడానికి ఎదురుచూస్తున్నట్లు చెప్పారు.

**'ఆయుర్వేదం' నుంచి 'వెల్‌నెస్ టూరిజం' వరకు..**

పవన్ కేరళలో అడుగుపెట్టడం వెనుక ప్రధాన కారణం రాజకీయ పర్యటన కాదు. భుజానికి శస్త్రచికిత్స అనంతరం తదుపరి చికిత్స కోసం ఆయన అక్కడ ఆయుర్వేద వైద్యం తీసుకుంటున్నారు. దీంతో ఆయన పర్యటనకు సహజంగానే కేరళ ఆయుర్వేదం మరోసారి ప్రాధాన్యం సంతరించుకుంది. కేరళకు ఇప్పటికే ఆయుర్వేదం, ప్రకృతి చికిత్స, యోగా, సంప్రదాయ వైద్య విధానాలు ప్రధాన ఆకర్షణలుగా ఉన్నాయి. దేశ, విదేశాల నుంచి వెల్‌నెస్ టూరిజం కోసం కేరళకు వచ్చే వారికి ఇవి కీలక కారణాలుగా నిలుస్తుంటాయి.

ఇలాంటి సమయంలో జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న పవన్ కల్యాణ్ స్వయంగా కేరళను చికిత్స, విశ్రాంతి కోసం ఎంచుకోవడం.. ఆ రాష్ట్రానికి ఒక రకంగా ఆర్గానిక్ ప్రమోషన్ లాంటిదేనని చెప్పొచ్చు.

**ఆలయాలు.. ఆయుర్వేదం.. ఆతిథ్యం**

పవన్ పోస్టులో మరో ఆసక్తికరమైన అంశం ఉంది. ఆయన కేవలం చికిత్స గురించి మాత్రమే మాట్లాడలేదు. కేరళ ప్రజల ఆప్యాయతతో పాటు అక్కడి ఆలయాల గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. అంటే పవన్ పర్యటనలో మూడు అంశాలు ఒకేసారి హైలైట్ అయ్యాయి. ఆయుర్వేద చికిత్స, కేరళ సంప్రదాయం, ఆలయ పర్యాటకం.. ఇది కేరళ పర్యాటక రంగం ప్రచారం చేసే 'వెల్‌నెస్ కల్చర్' కాన్సెప్ట్‌కు కూడా దగ్గరగా ఉంటుంది. చికిత్స కోసం వెళ్లిన వ్యక్తి.. అక్కడి ఆధ్యాత్మిక వాతావరణాన్ని కూడా ఆస్వాదించి ప్రశంసించడం ద్వారా కేరళకు ఉన్న బహుముఖ ఆకర్షణ మరోసారి తెరపైకి వచ్చింది.

**కాంగ్రెస్ సీఎం.. ఎన్డీయే నేత.. అయినా వ్యక్తిగత ఆత్మీయత**

ఇక ఈ సంభాషణకు మరో రాజకీయ కోణం కూడా ఉంది. వీడీ సతీశన్ కాంగ్రెస్‌కు చెందిన కీలక నేత..పైగా సీఎం. పవన్ కల్యాణ్ ఏపీలో ఎన్డీయే కూటమిలో కీలక భాగస్వామి. దేశ రాజకీయాల్లో ఈ రెండు వర్గాలు అనేక అంశాలపై భిన్నమైన వైఖరులు తీసుకుంటుంటాయి. అయినప్పటికీ పవన్ ఆరోగ్యంపై కేరళ సీఎం ఆప్యాయంగా స్పందించడం.. పవన్ సైతం కేరళ ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పడం.. రాజకీయాలకు అతీతంగా సాగిన మర్యాదపూర్వక సంభాషణగా నిలిచింది.ఇది ప్రస్తుతం సోషల్ మీడియాలో కూడా ఆసక్తిని కలిగిస్తోంది. రాజకీయ ప్రత్యర్థిత్వం ఉన్నప్పటికీ వ్యక్తిగత మర్యాద, రాష్ట్రాల మధ్య ఆతిథ్యం వంటి అంశాలకు చోటు ఉంటుందని ఈ వ్యవహారం మరోసారి చూపించింది.

**పవన్ పర్యటన కేరళకు ఎందుకు ముఖ్యమంటే..**

ఒక ప్రముఖ రాజకీయ నాయకుడు ఏ రాష్ట్రానికి వెళ్లినా సాధారణంగా రాజకీయ భేటీలు, ప్రకటనలు, కార్యక్రమాలే వార్తల్లో నిలుస్తాయి. కానీ పవన్ విషయంలో మాత్రం చికిత్స, ఆధ్యాత్మికత, కేరళ ఆతిథ్యం ప్రధానంగా చర్చకు వచ్చాయి. అందుకే ఈ పర్యటనను కేవలం పవన్ కల్యాణ్ వ్యక్తిగత విశ్రాంతి పర్యటనగా చూడకుండా.. కేరళ తనకు ఉన్న సంప్రదాయ బలం, వైద్య విధానం, ఆధ్యాత్మిక పర్యాటకాన్ని మరోసారి ప్రపంచానికి చూపించుకున్న సందర్భంగా కూడా చూడొచ్చు. మొత్తానికి.. పవన్‌కు కేరళ సీఎం చెప్పిన 'థ్యాంక్స్' వెనుక రాజకీయ సమీకరణాల కంటే మానవీయ పలకరింపు, రాష్ట్ర ఆతిథ్యానికి వచ్చిన ప్రశంస, కేరళ ఆయుర్వేదానికి లభించిన ప్రచారం అనే మూడు అంశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.

# జగన్ పాదయాత్ర.. వైసీపీకి పాత రోజులు వచ్చేనా?



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అధినేత జగన్ 2027 సెప్టెంబరు లేదా అక్టోబరులో పాదయాత్ర చేస్తానని ప్రకటించిన దరమిలా.. ఈ పాదయా త్రతో వైసీపీకి పునర్వైభవం వస్తుందా అనేది ప్రస్తుతం రాజకీయ వర్గాల్లోనే కాదు.. వైసీపీ నాయకుల్లోనూ చర్చ జరుగుతోంది. వచ్చే ఏడాది రాష్ట్రవ్యాప్తంగా –పాదయాత్ర 2.0–ను నిర్వహించనున్నట్లు జగన్ ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు. ఈ పాదయాత్ర ద్వారా.. తన ఇమేజ్‌ను పెంచుకోవడంతోపాటు.. వచ్చే ఎన్నికల్లో కూటమిని ఓడించి.. తాను అధికారంలోకి రావాలన్నది ఆయన పెట్టుకున్న ప్రధాన లక్ష్యం.

2024 ఎన్నికల ఓటమి తర్వాత ముఖ్యంగా సంక్షేమాన్ని భారీగా అమలు చేశామని చెప్పిన తర్వాత కూడా.. వైసీపీని ప్రజలు 11 స్థానాలకు పరిమితం చేశారు. దీంతో కేడర్ సహా నాయకులు నిరాశలో కూరుకుపోయారు. దీంతో జగన్ పాదయాత్ర నాయకుల్లో కొంత మేరకు జోష్ నింపుతుందని పార్టీ భావిస్తోంది. అయితే.. ఇప్పటికే పలు జిల్లాల్లోకీలక నాయకులు పార్టీ కాడి పడేసిన నేపథ్యంలో ఉన్న నాయకులకు కొత్తవారు తోడవుతారా? లేదా? అనేది చూడాలి. ఇక, ఈ యాత్ర ద్వారా కూటమి ప్రభుత్వ విధానాలు, హామీల వైఫల్యాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించడం ద్వారా.. వైసీపీ పాలనను తిరిగి తెచ్చేందుకు జగన్ ప్రయత్నించే అవకాశం ఉంది.

**ఒకసారి చేస్తే..**

నిజానికి పాదయాత్రలు ఒక్కసారిఫలిస్తాయి. పదే పదే చేస్తే.. ప్రజలు ఏమేరకు విశ్వసిస్తారన్నది ప్రశ్నార్థకమే. గతంలో 2018–19 మధ్య జగన్ పాదయాత్ర చేశారు. ఒక్క ఛాన్స్ అన్నారు. అప్పట్లో ప్రజలు విశ్వసించారు. మరి ఆ తర్వాత ఐదేళ్ల పాలన చూశాకే కదా.. 11 స్థానాలకు పరిమితం చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా చేపట్టే పాదయాత్రపై పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చన్న వాదన కూడా వినిపిస్తోంది. అయతే.. గతంలో ప్రజాసంకల్ప యాత్ర ద్వారా జగన్ ప్రజలకు దగ్గరై అధికారంలోకి వచ్చారనే నమ్మకం పార్టీ క్యాడర్‌లో ఉంది. అదే ఇప్పుడు కూడా తమకు కలిసి వస్తుందన్న అంచనాలు వేసుకుంటోంది.

**ప్రతికూలాలు...**

వైసీపీ అధినేత జగన్ గత పాలనకు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులకు వ్యత్యాసం ఉంది. కేవలం పాదయాత్రతోనే ప్రజల మైండ్‌సెట్ మారుతుందా అనేది చెప్పలేని పరిస్థితి నెలకొంది. 2027లో యాత్ర ప్రారంభించి 2029 నాటికి ప్రజల్లో నిరంతరం ఉండాలనే వ్యూహం ఉన్నప్పటికీ, అప్పటి వరకు కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకతను ఏ స్థాయిలో నిలకడగా కొనసాగిస్తారనేది కీలకం. అదేసమయంలో జగన్ ఇచ్చిన సంక్షేమంతోపాటు.. అభివృద్ధి, ఉపాధికల్పన, ఉద్యోగాలు వంటివాటికి కూటమి సర్కారు ప్రాధాన్యం ఇస్తోంది. ఈ నేపథ్యంలో పాదయాత్ర ఏమేరకు సక్సెస్ అవుతుందన్నది.. పార్టీ పునర్వైభవాన్ని తెస్తుందా లేదా అనేది వేచి చూడాలి. మరోవైపు కూటమి పక్షాలు రోజు రోజుకు మరింత బలోపేతం అవుతుండడం గమనార్హం.

## సంచలనం : లాడెన్ టార్గెట్ హిట్ లిస్ట్ లో

# భారత్.. సీఐఏ పత్రాలు లీక్



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచాన్ని కుదిపేసిన 9/11 దాడులకు మూడేళ్ల ముందే ఉగ్రవాద ముప్పుపై ప్రమాద ఘంటికలు మోగాయా? ఒసామా బిన్ లాడెన్ నేతృత్వంలోని అల్‌ఖైదా నెట్‌వర్క్ అమెరికాను మాత్రమే కాకుండా భారత్ సహా అనేక దేశాలను టార్గెట్‌గా పరిశీలించిందా? తాజాగా వెలుగులోకి వచ్చిన అమెరికా నిఘా పత్రాలు ఇప్పుడు ఈ ప్రశ్నలను తెరపైకి తెచ్చాయి. ఇప్పటివరకు ఒసామా బిన్ లాడెన్ పేరు వినగానే ప్రధానంగా అమెరికాపై జరిగిన 9/11 దాడులే గుర్తుకొస్తాయి. కానీ అతడి వ్యూహం ఒక్క అమెరికాకే పరిమితం కాలేదని.. 1990ల చివరి నాటికే అనేక దేశాలను లక్ష్యంగా చేసుకునే స్థాయిలో అల్‌ఖైదా తన నెట్‌వర్క్‌ను విస్తరించిందని అమెరికా సీఐఏ పత్రాలు సూచిస్తున్నాయి. ఇందులో భారత్ పేరు ఉండటమే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

**1998లోనే భారత్ పేరు**

1998 ఆగస్టు 28 నాటి 'బిన్ లాడెన్ టెర్రరిస్ట్ నెట్‌వర్క్ స్టిల్ ఎ థ్రెట్' పేరుతో రూపొందించిన ఇంటెలిజెన్స్ బ్రీఫింగ్‌లో భారత్ ప్రస్తావన కనిపించింది. బిన్ లాడెన్ నెట్‌వర్క్ భారత్‌తో పాటు పాకిస్థాన్, ఈజిప్ట్, కువైట్, సౌదీ అరేబియా, యెమెన్, ఉగాండా, నైజీరియా వంటి దేశాల్లో దాడుల అవకాశాలను పరిశీలిస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. అయితే ఇక్కడ ఒక విషయం కీలకం. భారత్‌లో ఏ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకున్నారు? ఏ తేదీన దాడి చేయాలని భావించారు? ఏ తరహా ఆపరేషన్‌కు ప్లాన్ చేశారు? వంటి నిర్దిష్ట వివరాలు మాత్రం అందుబాటులోకి వచ్చిన పత్రాల్లో లేవు. అందువల్ల భారత్‌పై ఒక నిర్దిష్ట దాడి ప్రణాళిక సిద్ధమైందని చెప్పడం కంటే అల్‌ఖైదా లక్ష్యాల పరిధిలో భారత్ కూడా ఉన్నట్లు నిఘా సమాచారం సూచించింది.

**అసలు షాకింగ్ విషయం 'హిట్ లిస్ట్' మాత్రమే కాదు**

ఈ పత్రాల్లో భారత్ పేరు కనిపించడం ఒక కోణమైతే.. అంతకంటే ఆందోళన కలిగించే అంశం అప్పటికే అల్‌ఖైదా ఎంత విస్తృతమైన నెట్‌వర్క్‌ను నిర్మించుకుందన్నదే. అఫ్గానిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై అమెరికా క్షిపణి దాడులు చేసినప్పటికీ బిన్ లాడెన్‌తో పాటు కీలక నేతలు తప్పించుకున్నారని అప్పటి నిఘా అంచనాలు పేర్కొన్నాయి. వారి కమ్యూనికేషన్ వ్యవస్థ పూర్తిగా కుప్పకూలలేదని.. శిక్షణ కార్యకలాపాలను తిరిగి ప్రారంభించే సామర్థ్యం కూడా ఉందని హెచ్చరించాయి. అంటే అప్పటికే అల్‌ఖైదా ఒక ప్రాంతానికి పరిమితమైన ఉగ్రసంస్థగా కాకుండా.. వివిధ దేశాల్లోని అనుబంధ గ్రూపులు, వ్యక్తులు, మద్దతుదారులను ఉపయోగించుకొని ఎక్కడైనా దాడులు చేయగల అంతర్జాతీయ ఉగ్ర నెట్‌వర్క్‌గా రూపాంతరం చెందుతోందని అమెరికా నిఘా వ్యవస్థ గుర్తించింది.

**హెచ్చరికలు వచ్చాయి.. కానీ 9/11ను ఆపలేకపోయారు**

తాజాగా బయటకు వచ్చిన పత్రాల్లో అత్యంత కీలకమైన అంశం ఇదే. 1998 నుంచి 2001 మధ్య బిన్ లాడెన్ నుంచి పెరుగుతున్న ముప్పు గురించి అప్పటి అమెరికా అధ్యక్షులు బిల్ క్లింటన్, జార్జ్ డబ్ల్యూ బుష్‌లకు నిఘా సంస్థలు పలుమార్లు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. విమానాలను కేవలం ప్రయాణ సాధనాలుగా కాకుండా దాడులకు ఆయుధాలుగా ఉపయోగించే ప్రమాదం ఉందన్న హెచ్చరికలు కూడా అమెరికా నిఘా వ్యవస్థలో చర్చకు వచ్చినట్లు ఈ పత్రాలు సూచిస్తున్నాయి. కానీ చివరకు 2001 సెప్టెంబర్ 11న ప్రపంచం ఊహించని ఘోరం జరిగింది. అల్‌ఖైదాకు చెందిన 19 మంది ఉగ్రవాదులు నాలుగు ప్రయాణికుల విమానాలను హైజాక్ చేశారు. రెండు విమానాలు న్యూయార్క్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ ట్విన్ టవర్స్‌ను ఢీకొట్టాయి. మరో విమానం పెంటగాన్‌ను ఢీకొట్టగా నాలుగో విమానం పెన్సిల్వేనియాలో కూలిపోయింది. దాదాపు మూడు వేల మంది ప్రాణాలు కోల్పోయారు.

**భారత్ పేరు ఇప్పుడు ఎందుకు కీలకం?**

ఈ పత్రాలను కేవలం 'లాడెన్ హిట్ లిస్ట్‌లో భారత్' అనే సంచలన కోణం ఉన్నా అది అమలు కాలేదు.. 1990ల చివరి నాటికే అంతర్జాతీయ ఉగ్రవాదం సరిహద్దులను దాటి విస్తరిస్తోందని నిఘా సంస్థలు గుర్తించాయనడానికి ఇవి మరో సంకేతంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా భారత్ పేరు అప్పటి నిఘా నివేదికల్లో కనిపించడం.. అల్‌ఖైదా వ్యూహాత్మక దృష్టి ఎంత విస్తృతంగా ఉండేదో తెలియజేస్తోంది. అదే సమయంలో ఒక దేశం పేరు లక్ష్యాల జాబితాలో ఉండటం, ఆ దేశంలో నిర్దిష్ట దాడికి పూర్తి స్థాయి ఆపరేషనల్ ప్లాన్ సిద్ధం కావడం రెండూ ఒకటే కాదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి.

**28 ఏళ్ల తర్వాత బయటపడిన పాత హెచ్చరిక**

1998లో అత్యంత రహస్యంగా అమెరికా అధ్యక్షుడి ముందుకు వెళ్లిన సమాచారం.. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ప్రపంచం ముందుకు రావడంతో బిన్ లాడెన్ నెట్‌వర్క్‌కు సంబంధించిన మరో అధ్యాయం తెరుచుకుంది. 9/11 తర్వాత ప్రపంచ దేశాలు ఉగ్రవాదాన్ని చూసే విధానమే మారిపోయింది. కానీ తాజా పత్రాలు మరో విషయాన్ని గుర్తుచేస్తున్నాయి. ఆ మహా విషాదానికి ముందే ప్రమాద సంకేతాలు కనిపించాయి. భారత్ సహా అనేక దేశాల పేర్లు నిఘా రాడార్‌పైకి వచ్చాయి. అసలు ప్రశ్న మాత్రం ఇప్పటికీ అలాగే ఉంది. ఆ హెచ్చరికలను అప్పట్లో మరింత తీవ్రంగా తీసుకుని ఉంటే చరిత్ర మరోలా ఉండేదా? అన్నదే ఇప్పుడు అందరినీ అనుకునేలా చేస్తోంది.

# సమావేశానికి గంట లేటు.. కేంద్ర మంత్రి ఏమన్నారంటే!



**హైదరాబాద్ పెన్ పవర్:** సాధారణంగా నాయకులు, మంత్రులు ఏదైనా సభలు సమావేశాలకు రావాలంటే.. షెడ్యూల్ ప్రకారం కుదిరేది కాదు కనీసంలో కనీసం.. అరగంట ఆలస్యమైతే తప్ప.. వారు వచ్చినట్టు ఉండదు.. జనాలు మెచ్చినట్టు కూడా ఉండద న్న నానుడి ఉంది. అయితే.. ఇటీవల కాలంలో సాంకేతికత పెరగడంతో ఈ సమయాభావం తగ్గుతూ వస్తోంది. అయినప్పటికీ.. కొన్ని సందర్భాల్లో మంత్రుల రాక ఆలస్యమవుతోంది. కానీ.. అందరూ ఈ సమయాభావాన్ని లైట్ తీసుకుంటున్నారు.కానీ.. అందరిలో ఒక్కడిగా కాకుండా.. ప్రత్యేకంగా వ్యవహరించే కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ.. తాజాగా ఆదివారం ఉదయం మహారాష్ట్రలోని ఓ సమావేశానికి వచ్చారు. అయితే ఆయన షెడ్యూల్ ప్రకారం సమావేశానికి రాలేక పోయారు. గంటా 12 నిమిషాలు ఆలస్యంగా చేరుకున్నారు. సహజంగా ఇలాంటి సందర్భాల్లో మంత్రులు లైట్ తీసుకుంటారు. కానీ, గడ్కరీ మాత్రం.. తన ఆలస్యపై సుమారు 5 నిమిషాల పాటు పశ్చాత్తాపం ప్రకటించారు. దీనికి తాను మూల్యం చెల్లించుకున్నానని అన్నారు.ఇక, ఈ ఆలస్యానికి కారణం.. వర్లీ నుంచి ముంబైకి వచ్చే క్రమంలో ఏర్పడిన ట్రాఫిక్ జామేనని మంత్రి వివరించారు. కానీ, ఇది గతంలో తాను చేసిన తప్పు కారణంగానే జరిగిందన్నారు. తాను గతంలో మహారాష్ట్ర ప్రజా పనుల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు.. రహదారులు, వంతెనల నిర్మాణం చేపట్టానని.. అయితే.. అప్పట్లో ఇంత భారీగా జనాలు పెరుగుతారని తాను ఊహించలేదని.. అందుకే.. కొంత మేరకు ఆయా నిర్మాణాల విషయంలో రాజీ పడాల్సి వచ్చిందని తెలిపారు.ఆనాడు తాను రాజీ పడడంతో ఇప్పుడు మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని నితిన్ గడ్కరీ వ్యాఖ్యానించడం గమనార్హం. కాగా.. ప్రస్తుతం అధునాతన సాంకేతికతలు అందుబాటులోకి వచ్చాయని.. దీంతో నిర్మాణ సమయం తగ్గుతోందని.. అలాగే సాంకేతికత సాయంతో విస్తృతమైన పనులు కూడా జరుగుతున్నాయని వివరించారు. భవిష్యత్తులో చేపట్టే పనులకు.. ఈవిషయాలను పరిగణనలోకి తీసుకోవాలని గడ్కరీ సూచించారు. కాగా.. మంత్రి లేటుగా రావడం ఎలా ఉన్నా.. ఆయన 5 నిమిషాలకుపైగా తన వివరణ ఇవ్వడంతో సభికులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

# శ్రీ చరణి స్పిన్ మ్యాజిక్.. 8వ సారి ఆసియా కప్ గెలిచిన టీమిండియా

- మహిళల ఆసియా కప్ 2026 ఫైనల్లో శ్రీలంకపై భారత్ ఘన విజయం
- ఓపెనర్లు షఫాలీ వర్మ, స్మృతి మంధనల మెరుపు అర్ధశతకాలు
- బంతితో అద్భుతం చేసిన యువ బౌలర్ శ్రీ చరణి.. 4 వికెట్లతో రాణించిన వైనం
- 72 పరుగుల భారీ తేడాతో గెలిచి టైటిల్‌ను కైవసం చేసుకున్న టీమిండియా
- భారత్ నిర్దేశించిన 184 పరుగుల లక్ష్య ఛేదనలో 111 పరుగులకే కుప్పకూలిన లంక



మహిళల ఆసియా కప్ 2026 ఫైనల్లో భారత జట్టు అద్భుతమైన ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. దుబాయ్ వేదికగా జరిగిన తుది పోరులో శ్రీలంకను 72 పరుగుల భారీ తేడాతో చిత్తు చేసి రికార్డు స్థాయిలో 8వ సారి ఆసియా ఛాంపియన్‌గా నిలిచింది. ఓపెనర్లు షఫాలీ వర్మ (68), స్మృతి మంధన (59) బ్యాటింగ్‌లో విధ్వంసం సృష్టిస్తే, యువ బౌలర్ శ్రీ చరణి (4/20) బంతితో మాయ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. భారత అమ్మాయిల జోరు ముందు లంక జట్టు ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. 184 పరుగుల లక్ష్యఛేదనలో 111 పరుగులకే ఆలౌట్ అయింది.టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత జట్టుకు ఓపెనర్లు షఫాలీ వర్మ, స్మృతి మంధాన అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. లంక బౌలర్లపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శిస్తూ ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడ్డారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు కేవలం 12.5 ఓవర్లలోనే 129 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పి భారీ స్కోరుకు బలమైన పునాది వేశారు. షఫాలీ 39 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో 68 పరుగులు చేయగా, స్మృతి 39 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 59 పరుగులు సాధించింది. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు వేగంగా ఆడటంలో కాస్త తడబడినప్పటికీ, చివర్లో కమలిని కేవలం 5 బంతుల్లోనే ఓ ఫోర్, సిక్సర్‌తో 15 పరుగులు చేసింది. దీంతో భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 183 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది.

అనంతరం 184 పరుగుల భారీ లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన శ్రీలంకకు ఆరంభంలోనే గట్టి దెబ్బ తగిలింది. భారత బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు లంక బ్యాటర్లు పరుగులు చేయడానికి తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. కెప్టెన్ చమరి అటపట్టు (36) కాసేపు పోరాడినా, ఆమె ఔటయ్యాక లంక పతనం వేగవంతమైంది. ముఖ్యంగా, యువ స్పిన్నర్ ద

శ్రీ చరణి తన అద్భుత బౌలింగ్‌తో లంక బ్యాటింగ్ ఆర్డర్‌ను కుప్పకూల్చింది. కీలకమైన హర్షిత, నీలాక్షిక, కవిష, సుగందికల వికెట్లను పడగొట్టి లంకను కోలుకోలేని దెబ్బ తీసింది. కేవలం 20 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టిన శ్రీ చరణికి, 3 వికెట్లు తీసిన దీప్తి శర్మ చక్కటి సహకారం అందించింది. దీంతో శ్రీలంక జట్టు సరిగ్గా 20 ఓవర్లలో 111 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ విజయంతో భారత మహిళల జట్టు ఆసియా కప్‌ను గర్వంగా ముద్దాడింది.

టీమిండియా మహిళల జట్టు ఇప్పటివరకు మొత్తం 8 సార్లు ఆసియా కప్ టైటిల్‌ను గెలుచుకుంది. అందులో వన్డే ఫార్మాట్ లో 4 సార్లు, టీ20 ఫార్మాట్ లో 4 సార్లు టైటిల్ గెలిచింది.

వన్డే ఫార్మాట్: 2004, 2005-06, 2006, 2008

టీ20 ఫార్మాట్: 2012, 2016, 2022, 2026

ఓవరాల్ గా 10 సార్లు ఫైనల్‌కు చేరిన భారత జట్టు 8 సార్లు ఛాంపియన్‌గా నిలవగా, మరో రెండు సార్లు రన్నరప్‌గా నిలిచింది.

# అభిషేక్ విధ్వంసంతో ఆఫ్ఘన్ బేజారు.. తొలి టీ20 టీమిండియాదే!



ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో టీమిండియా 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపులో యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఆకాశమే హద్దుగా చెలరేగిన తీరు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. కేవలం 32 బంతుల్లోనే 7 ఫోర్లు, 7 భారీ సిక్సర్లతో 82 పరుగులు చేసి, ఆఫ్ఘన్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. అతని విధ్వంసకర ఇన్నింగ్స్‌తో భారత్ లక్ష్యాన్ని మరో 38 బంతులు మిగిలి ఉండగానే సునాయాసంగా ఛేదించింది.టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్, ఆఫ్ఘనిస్థాన్‌ను ఓ మోస్తరు స్కోరుకే పరిమితం చేసింది. అనంతరం 157 పరుగుల లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఓపెనర్ సంజూ శాంసన్ (10) తక్కువ స్కోరుకే ఔటయ్యాడు. అయితే, మరో ఎండ్ లో అభిషేక్ శర్మ, ఆఫ్ఘన్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. మొదటి నుంచి దూకుడు మంత్రాన్ని జపించి, బౌలర్ ఎవరనేది చూడకుండా బౌండరీల వర్షం కురిపించాడు.

ముఖ్యంగా భారత ఇన్నింగ్స్‌లో పవర్‌ప్లేలో అభిషేక్ ఆడిన తీరు మ్యాచ్ స్వరూపాన్నే మార్చేసింది. అతని ధాటికి పవర్‌ప్లే ముగిసే సరికి భారత్ వికెట్ నష్టానికి 82 పరుగులు చేసింది. ఆఫ్ఘన్ ప్రధాన బౌలర్లైన ఫజల్‌హక్ ఫరూఖీ, రషీద్ ఖాన్‌లను కూడా లక్ష్యంగా చేసుకుని భారీ షాట్లు ఆడాడు. అతని బ్యాటింగ్ చూసి ఆఫ్ఘన్ కెప్టెన్ నిస్సహాయంగా చూడటం తప్ప ఏమీ చేయలేకపోయాడు. 256.25 స్ట్రైక్ రేట్‌తో పరుగులు సాధించి, టీ20 క్రికెట్‌లో అసలైన విధ్వంసం ఎలా ఉంటుందో చూపించాడు.మరో ఎండ్‌లో ఉన్న ఇషాన్ కిషన్ (33 బంతుల్లో 42) అతనికి చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరూ కలిసి రెండో వికెట్‌కు కేవలం 53 బంతుల్లోనే 121 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ భాగస్వామ్యంలో అభిషేక్ పూర్తి ఆధిపత్యం చెలాయించగా, ఇషాన్ నిలకడగా ఆడుతూ అతనికి స్ట్రైక్ రొటేట్ చేశాడు. శతకం దిశగా సాగుతున్నట్టు కనిపించిన అభిషేక్, మహమ్మద్ నబీ బౌలింగ్‌లో భారీ షాట్‌కు యత్నించి రషీద్ ఖాన్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అప్పటికే భారత్ విజయం ఖాయమైంది. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (8లి), తిలక్ వర్మ (3లి) మిగతా లాంఛనాన్ని పూర్తి చేశారు.

అంతకుముందు టాస్ గెలిచిన టీమిండియా కెప్టెన్ బౌలింగ్ ఎంచుకున్నాడు. భారత బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీయడంతో ఆఫ్ఘన్ తీవ్ర కష్టాల్లో పడింది. స్పిన్నర్లు అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి పొదుపుగా బౌలింగ్ చేసి ఒత్తిడి పెంచడంతో అఫ్గాన్ టాప్ ఆర్డర్ చేతులెత్తేసింది. ఒక దశలో 43 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కుప్పకూలిన ఆ జట్టు, ఆల్‌రౌండర్ అజ్మతుల్లా ఒమర్జాయ్ (64 నాటౌట్) వీరోచిత అర్ధశతకంతో పుంజుకుంది. ఫలితంగా, నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 156 పరుగులు చేసింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ 19 పరుగులకే 3 వికెట్లు పడగొట్టి ఆఫ్ఘన్ పతనాన్ని శాసించాడు.ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో టీమిండియా 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఇక, ఇరుజట్ల మధ్య రెండో టీ20 మ్యాచ్ సెప్టెంబరు 15న ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలోనే జరగనుంది.

# వైభవ్ సూర్యవంశీకి బిగ్ షాక్.. ఆఫ్ఘన్‌తో తొలి టీ20లో చోటు ఎందుకు దక్కలేదంటే?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న తొలి టీ20 పోరులో భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ టాస్ గెలిచి ఫీల్డింగ్ తీసుకున్నాడు. అరుణ్ జైట్లీ వికెట్‌పై ఛేజింగ్ అనుకూలిస్తుందనే అంచనాతో ఫీల్డింగ్ తీసుకున్నట్లు ప్రకటించిన అయ్యర్, ప్రెస్ వేదికగా ఒక షాకింగ్ న్యూస్ చెప్పి ఫ్యాన్స్‌ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేశాడు. అద్భుతమైన ఫామ్‌లో ఉన్న 15 ఏళ్ల యంగ్ పవర్‌హౌస్ వైభవ్ సూర్యవంశీని తొలి టీ20కి తుది జట్టు నుంచి తప్పించినట్లు ప్రకటించాడు.

**కారణం చెప్పని కెప్టెన్.. మేనేజ్‌మెంట్ రాజకీయం:**

వైభవ్ సూర్యవంశీని డ్రాప్ చేయడానికి గల కచ్చితమైన కారణాన్ని వెల్లడించడానికి కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తోసిపుచ్చాడు. వైభవ్‌ను బెంచ్‌కే పరిమితం చేసి, అభిషేక్ శర్మకు జోడీగా సంజూ శాంసన్‌ను ఓపెనర్‌గా బరిలోకి దించుతున్నట్లు మాత్రమే తేల్చి చెప్పాడు. ప్రాక్టీస్‌లో ఇబ్బంది పడ్డాడనే కారణంతో ఈ కుర్రాడిని పక్కనపెట్టడం వెనుక డ్రెసింగ్ రూమ్ రాజకీయం ఉందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జస్ప్రీత్ బుమ్రా రీ ఎంట్రీ జట్టుకు కలిసొచ్చే అంశం అని శ్రేయస్ కొనియాడాడు.

**7 నెలల తర్వాత మైదానంలోకి ఆఫ్ఘన్:**

2026 టీ20 వరల్డ్ కప్‌లో ఫిబ్రవరి 19వ తేదీన కెనడాతో మ్యాచ్ తర్వాత ఆఫ్ఘనిస్తాన్ జట్టు ఆడుతున్న తొలి అంతర్జాతీయ టీ20 మ్యాచ్ ఇదే కావడం విశేషం. దాదాపు ఏడు నెలల సుదీర్ఘ విరామం తర్వాత పొట్టి ఫార్మాట్ ఆడుతున్న ఆఫ్ఘన్‌ను తక్కువ అంచనా వేయకుండా బోణీ కొట్టాలని భారత్ భావిస్తోంది. సెప్టెంబర్ 15, 17 తేదీల్లో జరగబోయే తదుపరి రెండు మ్యాచ్‌లకు కూడా ఢిల్లీనే వేదిక కానుంది.

# స్పిరిట్: వంగా బ్రదర్ ఆ రేంజ్ లో సవాల్ చేశారంటే..

సినిమా రిలీజ్ కు ముందు హైప్ రావడం కామన్.. కానీ ఓ మూవీ రివ్యూలను ఎదుర్కొంటుందనే విషయంలోనే ఫుల్ కాన్ఫిడెన్స్ చూపించడం మాత్రం హాట్ టాపిక్ గా మారింది. ఇప్పుడు రెబల్ స్టార్ ప్రభాస్ స్పిరిట్ విషయంలో ఇదే జరుగుతోంది. సినిమా ఎలా ఉంటుందో చెప్పడానికి ఇంకా టైమ్ ఉన్నా.. ప్రొడ్యూసర్ ప్రణయ్ రెడ్డి వంగా చేసిన ఒక్క కామెంట్ మాత్రం స్పిరిట్ పై డిబేట్ స్టార్ట్ చేసింది.



తాను నిర్మించిన రోమాంచకం సినిమాపై వచ్చిన విమర్శల గురించి రీసెంట్ గా మాట్లాడిన ప్రణయ్ రెడ్డి.. సినిమా వెనుక ఉండే కష్టాన్ని రివ్యూలు రాసేవాళ్లు కూడా అర్థం చేసుకోవాలని అన్నారు. ఒక స్టోరీని దర్శకుడు స్క్రీన్ పైకి తీసుకురావడానికి చాలా కష్టపడతారని చెప్పారు. కానీ కొందరు రివ్యూల్లో చిన్న చిన్న విషయాలను కూడా పట్టుకుని సినిమాను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారనే అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేకాదు.. అసలు



సవాల్ ను స్పిరిట్ మూవీ దగ్గరికి తీసుకొచ్చారు. నిజంగా అంత స్టామినా ఉంటే.. స్పిరిట్ ను రివ్యూలతో తగ్గించి చూపించగలరా అంటూ విమర్శకులకు సవాల్ విసిరారు. సినిమా విడుదలైన తర్వాత చూద్దామనే రేంజ్ లో ఆయన మాట్లాడటం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. కానీ ఇక్కడే అసలు పాయింట్ ఉంది. సాధారణంగా నిర్మాతలు తమ సినిమాపై విమర్శలు వస్తే వాటిని ఖండించే వరకు మాత్రమే వెళ్తారు.

కానీ స్పిరిట్ విషయంలో మాత్రం ప్రణయ్ రెడ్డి చేసిన కామెంట్స్ చాలా స్ట్రాంగ్ గా ఉన్నాయి. రివ్యూలు, విమర్శలు వచ్చినా సినిమాను నిలబెట్టేంత కంటెంట్ తమ దగ్గర ఉందనే నమ్మకం ఆయన మాటల్లో కనిపిస్తోంది. అందుకే ఆ కామెంట్ స్పిరిట్ పై అంచనాలను మరో రేంజ్ కు తీసుకెళ్తోంది. ప్రభాస్ లాంటి పాన్ ఇండియా స్టార్, సందీప్ రెడ్డి వంగా లాంటి దర్శకుడు కాంబోలో వస్తున్న సినిమా కావడంతో మొదటి నుంచే దీనిపై భారీ హైప్ ఉంది.

ఇప్పుడు నిర్మాత చేసిన సవాల్ దాన్ని ఇంకాస్త పెంచింది. ముఖ్యంగా సందీప్ సినిమాలపై ప్రేక్షకుల్లో అంచనాలు వేరు. ఆయన స్టోరీ, రోల్స్, యాక్షన్ మాత్రమే కాదు తనదైన టేకింగ్ తో మెప్పిస్తారు. అలాంటి దర్శకుడి నుంచి ప్రభాస్ తో వస్తున్న సినిమా కావడంతో స్పిరిట్ ఎలా ఉండబోతోందనే ఇంట్రెస్ట్ ఇప్పటికే ఉంది. ఇప్పుడు దానికి తోడు నిర్మాతే చేతనైతే సినిమా రివ్యూలతో తగ్గించి చూపండనే రేంజ్ లో సవాల్ విసరడంతో.. అసలు సినిమాలో ఏముందనే ప్రశ్న మరింత పెరిగింది.ఇక నిజంగానే స్పిరిట్ టీమ్ తమ కంటెంట్ పై అంత గట్టి నమ్మకంతో ఉందా? అన్నది సినిమా విడుదలైన తర్వాతే తెలుస్తుంది. అయితే ఒక్కటి మాత్రం క్లియర్ అని చెప్పాలి. స్పిరిట్ ఇంకా థియేటర్లలోకి రాకముందే.. దాని చుట్టూ డిబేట్ రోజురోజుకూ పెరుగుతోంది. ఇప్పుడు సినిమా విడుదలకు ముందే నిర్మాత నుంచి సవాల్ రావడంతో.. ఇక స్పిరిట్ పై వచ్చే ఫస్ట్ రివ్యూలు, ఆడియన్స్ రెస్పాన్స్ ఎలా ఉంటాయన్నది వేచి చూడాలి.



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D V RAO, FLAT NO: 402, VIGNESWARA PRANATHI REDDY TOWERS, OPP. BHARAT PETROLBUNK, VIDYANAGAR, TIRUPATI Dist.,editor GANTYADA APPARAO. PRGI Registration No. "APTEL/25/A4409" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965